www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

బుధవారం, 5.06.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 233

# ఎన్డీఏకు అత్తెసరు

- బొటాబొటి మెజార్టీ సాధించిన బీజేపీ కూటమి
- గతం కంటే 60 సీట్లు తక్కువ
- హిందీ బెల్ట్‌లో గతి తప్పింది
- 291 సీట్లలో పరిమితం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా బీజేపీ 370 సీట్లు సాధిస్తుందని చెప్పిన ఆ పార్టీకి ఇప్పుడు చుక్కెదురైంది. గతం కంటే కనీసం 60కిపైగా సీట్లు తక్కువ వచ్చాయి. ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్ (80), పశ్చిమ బెంగాల్ (42) మహారాష్ట్ర (48), కర్ణాటక (28), బిహార్ (39), రాజస్థాన్ (25) రాష్ట్రాల్లో గతం కంటే సీట్లను కోల్పోయింది. ఒడిశాలో రాణించినా.. తమిళనాడులో అంచనాలు పూర్తిగా తలకిందులయ్యాయి. ఫలితంగా భాజపా సొంతంగా మెజార్టీ సాధించలేని పరిస్థితి నెలకొంది. ఈమేరకు ఇండియా కూటమిలో కాంగ్రెస్‌కు 99, సమాజ్‌వాదీ పార్టీకి 36 సీట్లతో భారీగా లబ్ధి చేకూరింది.

### అభ్యర్థుల ఎంపికలో తప్పు జరిగిందా..?

ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించుకొనేందుకు ఏకంగా 112 మంది సిట్టింగ్‌లకు టికెట్లను నిరాకరించింది. గత ఎన్నికల్లో లక్ష నుంచి 6 లక్షల వరకూ మెజారిటీతో గెలుపొందిన 39 మంది అభ్యర్థులను మార్చేసింది. టికెట్లు కోల్పోయిన వారి సగటు గెలుపు మెజార్టీ 2,35,111లు కాగా.. కొనసాగించిన 168 మంది సగటు మెజార్టీ 2,23,686 ఓట్లు కావడం విశేషం. ఫలితాలను చూస్తే భాజపా బలమైన అభ్యర్థులను వదులుకొందా అనే సందేహం రాకమానదు. బీఫారం కోల్పోయిన వారు పార్టీకి వ్యతిరేకంగా పనిచేయరన్న గ్యారెంటీ లేదు. రాహుల్ కస్వా వంటి వారు దీనికి ఉదాహరణ.

కూటమిలో అతిపెద్ద నష్టం భాజపాకే.. కమలం పార్టీ ఈసారి 441 సీట్లలో తమ అభ్యర్థులను నిలబెట్టింది. ఎన్డీఏ మిత్రపక్షాలు మొత్తం 540 సీట్లలో పోటీ చేశాయి. ఈ కూటమిలో అత్యధికంగా భాజపానే 2019తో పోలిస్తే 20శాతానికి పైగా సీట్లను కోల్పోయింది. గత ఎన్నికల్లో 303 సీట్లను సాధించిన కమలం పార్టీ ఈసారి సొంత మెజార్టీకి దిగువనే సర్దుకోవాల్సి వచ్చింది. కూటమిలోకి తిరిగి పునరాగమనం చేసిన తెదేపా గతంతో పోలిస్తే అదనంగా 12 సీట్లు లబ్ధి పొందింది.

### హిందీ బెల్ట్‌లో గతి తప్పి..

దేశ వ్యాప్తంగా అత్యధిక సీట్లున్న పెద్ద రాష్ట్రాల్లో భాజపాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మినహా, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో తీవ్రంగా దెబ్బతింది. ఇది మొత్తంగా భాజపా సీట్ల సంఖ్యపై ప్రతికూల ప్రభావం చూపింది. యూపీలో 2019లో 64 సీట్లను గెలుచుకోగా.. ఈసారి దాదాపు 30 స్థానాలను కోల్పోయింది.

....మిగతా 2 లో

# సగం.. సగం!

## కాంగ్రెస్‌కు 8, బీజేపీకి 8

- హైదరాబాద్ ను నిలబెట్టుకున్న ఎంఐఎం
- బీఆర్ఎస్ జీరో ..
- నల్లగొండలో కాంగ్రెస్ రికార్డు మెజార్టీ
- గత ఎన్నికలతో పోలిస్తే భారీగా పుంజుకున్న బీజేపీ
- సీఎం సొంత జిల్లాలో కాంగ్రెస్ ఓటమి
- మల్కాజిగిరిలో బీజేపీ ఘన విజయం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** తెలంగాణలో పార్లమెంటు ఫలితాల్లో బీజేపీ, కాంగ్రెస్ చెరి సగం సీట్లు పంచుకున్నాయి. ఎంఐఎం హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకున్నది. మొత్తం 17 లోక్‌సభ స్థానాలకు ఫలితాలు వెల్లడించారు. కాంగ్రెస్ ఎనిమిది చోట్ల గెలుపొందగా.. బీజేపీ ఎనిమిది చోట్ల జయకేతనం ఎగురవేసింది. ఎంఐఎం తన సీటును పదిలపరుచుకోగా.. భారాస ఎక్కడా ఖాతా తెరవలేకపోయింది. ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబాబాద్, జహీరాబాద్, భువనగిరి, నాగర్ కర్నూలు, పెద్దపల్లిలో కాంగ్రెస్ విజయఢంకా మోగించగా.. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, మెదక్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల, సికింద్రాబాద్‌లలో భాజపా అభ్యర్థులు గెలిచారు. తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే అత్యధిక అత్యధిక మెజార్టీతో జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డి రికార్డు నెలకొల్పారు. దాదాపు 10మంది నేతలు లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం విశేషం.

### అప్పుడు ఓడారు.. ఇప్పుడు గెలిచారు

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన కొందరు లీడర్లు ఇప్పుడు విజయం సాధించారు. పడి లేచిన కెరటంలా లోక్‌సభ ఎన్నికల్లో బండి సంజయ్

▶...మిగతా 2 లో

# ఇలాంటి ఫలితాన్ని... ఊహించలేదు

- కోట్ల మందికి సంక్షేమ పథకాలు అందించాం
- పెద్ద పెద్ద నేతల కూటమి ఇది
- బీజేపీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు అభినందనలు
- 40 శాతం ఓటు బ్యాంకుని తగ్గించలేకపోయారు
- కిందపడినా గుండె ధైర్యంతో పైకి లేస్తాం
- ప్రతిపక్షంలో ఉండడం పోరాటాలు చేయడం కొత్త కాదు
- ఎవరూ అనుభవించని రాజకీయ కష్టాలు అనుభవించా
- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



2

# ఇది చారిత్రాత్మక తీర్పు



- వైసీపీపై కక్ష సాధించం
- బాధ్యతయుతంగా పనిచేస్తం
- ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటం
- జనసేన ధర్మం కోసం నిలబడింది
- జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్

# అయోధ్యలో బీజేపీ ఓటమి

- 54,567 ఓట్లతో ఎస్పీ అభ్యర్థి అవధేష్ విజయం
- ఓట్లు రాల్చని రామ మందిరం
- తొలినుంచి వెనుకంజలోనే బీజేపీ అభ్యర్థి

2

# నల్గొండలో కాంగ్రెస్ సునామీ

- ఎంపీగా రఘువీర్ రెడ్డి రికార్డు మెజారిటీ
- బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిపై 5.59 లక్షల మెజార్టీతో గెలుపు
- తెలంగాణ చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ

3





# యూపీలో బీజేపీకి.. గట్టి ఎదురుదెబ్బ

- వర్కవుట్ కాని రామ జపం
- అయోధ్యలోనూ బీజేపీ ఓటమి
- బీజేపీకి సమాజ్‌వాదీ పార్టీ గట్టి
- తక్కువ మెజార్టీతో బయటపడ్డ మోదీ
- ఎస్పీ-కాంగ్రెస్ కూటమికి మాయావతి మేలు
- బీజేపీకి షాకిచ్చిన దళితులు, ఓబీసీలు

3




# రాజ్యాంగాన్ని కాపాడటంలో .. తొలి విజయం సాధించాం

- ఇది మోదీ వ్యతిరేక తీర్పు
- మోదీని తిరస్కరించిన దేశ ప్రజలు
- ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసమే తమ పోరాటం
- కాంగ్రెస్ కార్యకర్తల పోరాటం అద్భుతం
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ





**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** రాజ్యాంగాన్ని కాపాడటంలో తొలి విజయం సాధించామని . ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఇది మోదీ వ్యతిరేక

▶...మిగతా 2 లో

# ఫినిక్స్ పక్షిలాగా తిరిగి పుంజుకుంటాము

- ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉంటాం
- లోక్ సభ ఎన్నికల ఫలితాలు నిరాశపరిచాయి
- రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమే
- ప్రజాసమస్యలపై పోరాడుతూనే ఉంటాము
- తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్
- రానున్న రోజుల్లో మరింతగా కష్టపడతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** లోక్ సభ ఎన్నికల ఫలితాలు నిరాశపరిచాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ త్వరలోనే బీఆర్ఎస్ పుంజుకుంటుదన్న నమ్మకం వ్యక్తం చేశారు. పార్టీ స్థాపించిన 24 ఏళ్ల సుదీర్ఘమైన ప్రస్థానంలో ఎన్నో రకాల ఎత్తుపల్లాలను చూశామన్నారు. అద్భుతమైన విజయాలతో పాటు అనేక ఎదురు దెబ్బలు ఎదుర్కొన్న అనుభవం పార్టీకి ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీగా తమకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి మించిన గౌరవం, విజయం మరేది లేదని గుర్తు చేశారు. గతంలోనూ ఇలాంటి ఎదురుదెబ్బలు తిన్నప్పటికీ ప్రజాదరణతో బీఆర్ఎస్ పుంజుకున్న సందర్భాలెన్నో ఉన్నాయని

▶...మిగతా 2 లో

విశాల భారతి
GENERAL NEWS
Vishalabharathi Telugu Daily
www.ishalabharathi.comy
epaper: vishalabharathi.comy
జనరల్ న్యూస్


## రాజ్యాంగాన్ని కాపాడటంలో తొలి విజయం సాధించాం

**మొదటిపేజీ తరువాయి :**

తీర్పు అని తాము భావిస్తున్నట్లు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై రాజ్యసభ సభ్యుడు జైరాం ఇతర నేతలతో మీడియా సమావేశంలో మాట్లాడారు. మోదీ వర్సెస్ ప్రజలు అన్న రీతిలో ఎన్నికలు జరిగాయని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

**ఏ ఒక్క పార్టీకి మెజార్టీ ఇవ్వలేదు :** ఈసారి ప్రజలు ఏ ఒక్క పార్టీకి మెజార్టీ ఇవ్వలేదని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం పోరాటం చేస్తూనే ఉంటామని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ పోరాటం చేసిందన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు అని, ప్రజా తీర్పును వినమ్రంగా స్వీకరిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసమే యుద్ధం చేశామని, తమ పోరాటాన్ని ప్రజలు స్వాగతించారని తెలిపారు రాహుల్ గాంధీ. ఎన్నికలకు ముందు తమ పార్టీ బ్యాంక్ అకౌంట్లు సీజ్ చేశారని, సీఎంలను జైలుకు పంపారని ప్రస్తావించారు. అన్ని వ్యవస్థలు తమకు వ్యతిరేకంగానే పనిచేశాయని అనఆరు. కాంగ్రెస్ కార్యకర్తలు అద్భుతంగా పోరాటం చేశారని తెలిపారు.

**ఇండియా కూటమిది అద్భుతంగా పోరాటం :** లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అద్భుతంగా పోరాడిందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడటంలో తొలి విజయం సాధించామని పేర్కొన్నారు. మోదీని దేశ ప్రజలు తిరస్కరించారని అన్నారు. ఇండియా కూటమి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికలు ప్రభుత్వ వ్యవస్థలపై, నిఘా సంస్థలపై చేసిన యుద్ధంగా భావిస్తామని చెప్పారు. కాగా లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయని తెలిపారు. 400పైగా సీట్లు సాధిస్తామని చెప్పుకొచ్చిన బీజేపీ.. 300 లోపు స్థానాలతోనే సర్దిపెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. అయితే ఎగ్జిట్ పోల్ అంచనాలను తలకిందులు చేస్తూ ఇండియా కూటమి పుంజుకుందని విశ్లేషించారు.

## ఫినిక్స్ పక్షిలాగా తిరిగి పుంజుకుంటాము

**మొదటిపేజీ తరువాయి :**

కేటీఆర్ గుర్తుచేశారు.

### స్వల్ప తేడాతోనే ఓటమి

తెలంగాణ సాధించటంతో పాటు ఒక ప్రాంతీయ పార్టీగా రెండుసార్లు అద్భుతమైన మెజార్టీ 2014 లో 63 సీట్లు, 2018 లో 88 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రస్తుత శాసనసభలోనూ మూడో వంతు సీట్లతో ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ కొనసాగుతుందన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ స్వల్ప తేడాతోనే ఓటమి పాలైందని గుర్తు చేశారు. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు నిరాశ కలిగించినప్పటికీ లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రమించారని కేటీఆర్ అన్నారు. వారందరికీ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

### ఓటమితో కుంగిపోము

రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమే. గెలిచినప్పుడు పొంగిపోవద్దు.. ఓడినప్పుడు కుంగిపోవద్దు. మా పార్టీ అధినేత కేసీఆర్ గారు ఎప్పుడు ఇదే చెబుతుంటారు. బీఆర్ఎస్ అదే సిద్ధాంతాన్ని పాటిస్తుంది. ఇప్పుడు వచ్చిన ఫలితాలు కచ్చితంగా మమ్మల్ని నిరాశ పరిచాయి. ఐతే ఎట్టిపరిస్థితుల్లో కుంగిపోయేది లేదు. ఎప్పటి లాగే ప్రజాసమస్యలపై పోరాడుతూనే ఉంటాము. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వానికి వారి బాధ్యతను గుర్తు చేస్తూనే ఉంటాము. ఫలితాలతో సంబంధం లేకుండా ప్రజాక్షేత్రంలో తెలంగాణ ప్రజల తరఫున పోరాడుతూనే ఉంటాము. తెలంగాణ ప్రజల గొంతుక బీఆర్ఎస్. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పై తెలంగాణ ప్రయోజనాల కోసం అటు కేంద్రంతోనూ పోరాటం కొనసాగిస్తూనే ఉంటాము. రానున్న రోజుల్లో మరింతగా కష్టపడి మళ్లీ ఉన్నత శిఖరాలకు చేరుకుంటాము. ఫినిక్స్ పక్షిలాగా తిరిగి పుంజుకుంటామని కేటీఆర్ తెలిపారు.

## ఇది చారిత్రత్మాక తీర్పు

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ :** ఆంధ్రప్రదేశ్‌లోని 5 కోట్ల మంది ప్రజలు చారిత్రత్మాక తీర్పును ఇచ్చారన్నారు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్. ఏపీ ఎన్నికల్లో పోటీ చేసినా 21 అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానంలో విజయం సాధించిన సందర్భంగా మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్ జగన్, వైసీపీ శ్రేణులు తమకు శత్రువులుకారని తేల్చిచెప్పారు. కక్ష సాధింపు చర్యలకు ఇది సమయం కాదని 5 కోట్ల మంది ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బలమైన పునాది వేసే సమయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా జవాబుదారితనంతో పనిచేస్తామని వెల్లడించారు.

### ఏపీకి ముగిసిన చీకటి రోజులు :

ఇక ఏపీకి చీకటి రోజులు ముగిసాయని అన్నారు. కూటమి ఏపీ ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. జనసేన 21 కి 21 సీట్లు గెలుస్తుందని అనుకోలేదు. భారతదేశంలో ఇంతవరకు జనసేనకు తప్పా ఏ పార్టీకి ఈ ఘనత దక్కలేదని సంతోషం వ్యక్తం చేవారు. వచ్చే ప్రభుత్వం అన్నం పెట్టే రైతన్నకు, ఆడబిడ్డలకు రక్షణగా ఉంటుందని వివరి ంచారు. ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. మెగా డీఎస్సీ బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు.

### నిర్మాణాత్మకంగా పనిచేస్తాము :

రాష్ట్రంలో శాంతి భద్రతలు బలంగా ఉంటాయని ధీమాను వ్యక్తం చేశారు. పరిపాలనలో రాజకీయం ఉండదని భరోసా ఇచ్చారు. 2019లో నేను ఓడిపోయినా నాకున్న మానసిక స్థితి ఎలా ఉందో నేడు గెలిచినా అదే మానసిక స్థితి నాలో ఉందని, అదే ధైర్యంతో ఉన్నానని పేర్కొన్నారు. గెలుపు భయమేసినా అంతకంటే రెట్టింపుగా పనిచేసే బాధ్యత తమపై ఉందని అన్నారు. జనసేన ధర్మం కోసం నిలబడిందని, ఎన్నికల్లో ధర్మమే మన కోసం నిలబడిందని అన్నారు. వచ్చే రోజుల్లో నిర్మాణాత్మకంగా పనిచేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# సగం.. సగం!

**మొదటిపేజీ తరువాయి :**

ఘన విజయం సాధించారు. రాజకీయంగా అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్న ఆయన.. నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి భారాస అభ్యర్థి గంగుల కమలాకర్ చేతిలో ఓటమి పాలయ్యారు. అయినా, ఏమాత్రం పట్టు సడలకుండా నియోజవర్గంలోనే ప్రజలకు అందుబాటులో ఉన్నారు. స్వల్ప కాలంలోలేని తిరిగి పుంజుకొని లోక్‌సభ ఎన్నికల్లో 2.12లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో బండి సంజయ్ గెలుపొందారు. ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. రాజకీయ ప్రత్యర్థులపై తనదైన శైలిలో విరుచుకుపడే నేతగా గుర్తింపు ఉన్న ఆయన.. అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి, భారాస అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ చేతిలో 10,300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న అర్వింద్ లోక్‌సభ ఎన్నికలు వచ్చేసరికి వ్యూహం మార్చారు. మోదీ చరిష్మాకు తోడు.. తన వ్యూహానికి పదును పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి గట్టి పోటీ ఇచ్చినప్పటికీ 1.13లక్షలకు పైగా మెజార్టీతో అర్వింద్ విజయం సాధించారు. జిల్లా దుబ్బాక అసెంబ్లీ నుంచి పోటీ చేసిన రఘునందన్‌రావు భారాస అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి చేతిలోఓటమి పాలయ్యారు. అయినా, ఆయన పై నమ్మకంతో భాజపా అధిష్ఠానం మెదక్ టికెట్ ఇచ్చింది. న్యాయవాది, మంచి వాగ్దాటి కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన రఘునందన్‌ను లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు ఆదరించారు. భారాస, కాంగ్రెస్ అభ్యర్థులను దీటుగా ఎదుర్కొని మెదక్ గడ్డపై 25 ఏళ్ల తర్వాత భాజపా జెండా రెప రెపలాడించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లోపోటీ చేసిన ఈటల రాజేందర్ భారాస అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చేతిలో చేతిలో ఓటమి పాలయ్యారు. దీంతో ఈటల పని అయిపోయిందని అంతా అనుకున్నారు. కానీ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఈటల .. లోక్‌సభ ఎన్నికలకు వచ్చే సరికి వ్యూహం మార్చారు. మినీ ఇండియాగా పేరున్న మల్కాజిగిరి నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి పై 3.86లక్షల ఓట్ల మెజారిటీతో ఎంపీగా జయకేతనం ఎగురవేశారు. మొదటి రౌండ్ నుంచి ఆధిపత్యం కనబర్చారు. ఏ రౌండ్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఈటలకు పోటీ ఇవ్వలేకపోయారు.

**దుమ్ములేపేలా మెజార్టీలు :** నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిపై 5,59,905 ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించడం విశేషం. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ. 2011లో కడప లోక్‌సభ ఉప ఎన్నికలో 5.43 లక్షల మెజార్టీతో జగన్ గెలవగా.. అంతకుమించిన మెజార్టీతో రఘువీర్ విజయం సాధించారు. ఖమ్మంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం సాధించారు. ఆయన భారాస అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై 4,67,847 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మల్కాజ్‌గిరిలో భాజపా అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ భారీ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిపై ఆయన 3,91,4753 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ తన సమీప ప్రత్యర్థి భారాస నేత మాలోతు కవితపై 3.49 లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారు. హైదరాబాద్‌లో ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ 3,38,087 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఒవైసీకి మొత్తంగా 6,61,981 ఓట్లు రాగా.. బీజేపీ అభ్యర్థి మాధవీలతకు 3.23లక్షలు, కాంగ్రెస్ అభ్యర్థికి 62వేలు, బీఆర్ఎస్ అభ్యర్థికి 18వేలు చొప్పున ఓట్లు పోలయ్యాయి. కరీంనగర్ లోక్‌సభ సీటు నుంచి బీజేపీ నేత బండి సంజయ్ ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ నేత వేల్చాల రాజేందర్ రావుపై 2,25,209 ఓట్ల తేడాతో గెలుపొందారు. వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయకేతనం ఎగురవేశారు. బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్‌పై 2,20,339 ఓట్ల తేడాతో రికార్డు విజయం నమోదు చేసుకున్నారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, భాజపా అభ్యర్థి డా.బూర నర్సయ్యగౌడ్‌పై 2,22,170 ఓట్ల తేడాతో విజయఢంకా మోగించారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపొందారు. భాజపా అభ్యర్థి శ్రీనివాస్‌పై 1,31,364 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నిజామాబాద్‌లో భాజపా అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తన సీటును పదిలపరుచుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డిపై 1,09,241 ఓట్ల మెజార్టీ సాధించి జయకేతనం ఎగురవేశారు. నాగర్‌కర్నూలులో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి గెలుపొందారు. భాజపా అభ్యర్థి భరత్ ప్రసాద్ పోతుగంటిపై 94,414 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ భారాస అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు దాదాపు 3.2లక్షల ఓట్లు వచ్చాయి.
ఆదిలాబాద్ లోక్‌సభ సీటు నుంచి భాజపా అభ్యర్థి నగేష్ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణపై ఆయన 90,652 ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ తన ప్రత్యర్థి, భాజాపా నేత బీబీ పాటిల్‌పై 46,188 ఓట్ల తేడాతో గెలుపొందారు. సికింద్రాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌పై 49,944 ఓట్ల తేడాతో విజయం సాధించారు.
మెదక్‌లో భాజపా అభ్యర్థి రఘునందన్ రావు విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ నేత నీలం మధుపై 39,139 పైచీలుకు ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో భాజపా అభ్యర్థి డీకే అరుణ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిపై స్వల్ప ఆధిక్యంతోనే విజయం సాధించారు. రౌండ్ రౌండ్‌కు ఇక్కడ ఆధిక్యాలు మారడంతో నెలకొన్న ఉత్కంఠ పోరులో డీకే అరుణ కేవలం 4,500 ఓట్లతో గట్టెక్కారు. చేవెళ్లలో భాజపా అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధిక్యంలో కొనసాగుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై దాదాపు 1,72,897 ఓట్ల మెజార్టీ సాధించారు.

## ఇలాంటి ఫలితాన్ని ఊహించలేదు

**ఆంధ్ర ప్రదేశ్,విశాలభారతి :** ఎన్నికల ఫలితాలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. భావోద్వేగానికి గురయ్యారు. కోట్ల మందికి సంక్షేమ పథకాలు అందించినా ఇలాంటి ఫలితాలు రావడం అంతుచిక్కడం లేదన్నారు. గతంలో జరగనంత మంచి చేసినా అన్ని వర్గాల మంచి కోసం ప్రతీ అడుగు వేసిన తమ ప్రభుత్వానికి ఇలాంటి ఫలితం వస్తుందని ఊహించనే లేదని అన్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఓటమిపై మంగళవారం సాయంత్రం ఆయన తాడేపల్లిలో విలేకరులతో మాట్లాడారు.



### ఆ ప్రేమ ఏమైయ్యిందో

ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యానికి గురి చేశాయి. యాభై మూడు లక్షల మంది తల్లులకు, మంచి చేసిన పిల్లలకు, వాళ్ల పిల్లలు బాగుండాలని తాపత్రయపడుతూ అడుగులు వేశాం. మరి ఆ అక్కచెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో తెలియదు. 66 లక్షల మంది అవ్వాతాతలకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ల విషయంలో మంచి చేశాం. వారి కష్టాన్ని అర్థం చేసుకుంటూ, వారి ఇంటికే ఫించన్ పంపిచే వ్యవస్థను తీసుకొచ్చాం. చాలీచాలని పెన్షన్ల నుంచి ఎంతో మంచి చేస్తూ అడుగులు వేసినా కూడా ఆ అవ్వాతా తలు చూపించిన ఆప్యాయత ఏమైందో కూడా తెలియడం లేదు. ఇలాంటి ఫలితాల్ని ఊహించలేదు. పరిస్థితులు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంది.

### రైతుల ప్రేమ ఎక్కడికి పోయిందో

54 లక్షల మంది రైతులకు మంచి చేశాం. రైతన్నలకు తోడుగా రైతు భరోసా ఇచ్చాం. కోటి ఐదు లక్షల మందికి సంక్షేమం అందించాం. ఇచ్చిన మాట తప్పకుండా పేదలకు అండగా నిలబడ్డాం. పిల్లలు బాగుండాలని అడుగులు వేశాం. అందరికీ మంచి జరగాలని ఆరాటపడ్డాం. ఆ ఆప్యాయత ఏమైందో అర్థం కావడం లేదు. ఆశ్చర్యంగా ఇలాంటి ఫలితాలు వస్తాయని ఊహించలేదు అని వైఎస్ జగన్ అన్నారు.

### ఎప్పటికీ పేదవాడికి తోడుగా..

సామాజిక న్యాయం చేసి ప్రపంచానికి చూపించాం. మేనిఫెస్టోను పవిత్రంగా భావించాం. చిత్తశుద్ధితో మేనిఫెస్టోను అమలు చేశాం. ప్రజల కోసం ఎంతో చేయాలని తాపత్రయపడ్డాం. మరి ఇంత చేసినా ఆ ఓట్లు ఏమయ్యాయో తెలియడం లేదు. చేయగలిగిన మంచి చేశాం. ఇప్పుడు చేయగలిగింది ఏం లేదు. ప్రజల తీర్పు తీసుకుంటాం. కానీ, పేదవాడికి తోడుగా.. అండగా ఎప్పుడూ నిలబడతాం అని వైఎస్ జగన్ గద్గద స్వరంతో చెప్పారు.

### పోరాటాలు కొత్తకాదు

పెద్ద పెద్ద నేతల కూటమి ఇది. బీజేపీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్.. గొప్ప విజయానికి కూటమి నేతలకు అభినందనలు. నా తోడుగా నిలబడిన ప్రతీ నాయకుడికి, కార్యకర్తకి, స్టార్ క్యాంపెయినర్ నా అక్కచెల్లెమ్మలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఏం జరిగిందో తెలియదుగానీ.. ఏం చేసినా, ఎంత చేసినా ఇంక 40 శాతం ఓటు బ్యాంకుని తగ్గించలేకపోయారు. కిందపడినా గుండె ధైర్యంతో పైకి లేస్తాం. ప్రతిపక్షంలో ఉండడం పోరాటాలు చేయడం నాకు కొత్త కాదు. ఎవరూ అనుభవించని రాజకీయ కష్టాలు అనుభవించా. నన్ను ఇబ్బంది పెట్టే పరిస్థితి వచ్చినా దేనికైనా సిద్ధం. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే వాళ్లకు ఆల్ ది వెరీ బెస్ట్ అని వైఎస్ జగన్ అన్నారు.

## ఎన్డీఏకు అత్తెసరు

**మొదటిపేజీ తరువాయి :**

ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో భాజపా విజయం సాధించిన రాజస్థాన్‌లో పార్లమెంట్‌కు వచ్చేసరికి దాదాపు భారీగా సిట్టింగ్ సీట్లు పార్టీ కోల్పోయింది. 2019లో ఇక్కడ క్లీన్ స్వీప్ చేసిన కమలదళం ఈసారి 14కు పరిమితమైంది. ఇక మరో పెద్ద రాష్ట్రమైన బిహార్‌లో గత ఎన్నికల్లో ఎన్‌డీఏ సాధించిన 39 సీట్లలో ఒంటరిగా 17 భాజపానే సాధించింది. కానీ, ఈసారి కమలం పార్టీకి 5 తగ్గి 12 సీట్లకు పడిపోగా.. మిత్రపక్షమైన జేడీఎస్ (ఎస్)కు కూడా రెండు స్థానాల్లో నష్టం చేకూరింది. మొత్తం మీద ఇక్కడ కూటమి 30 స్థానాలు సాధించింది.

### దీదీ అడ్డాలో కూడా ఎదురుదెబ్బే..

భాజపా ఈసారి గణనీయంగా పుంజుకొంటుందని భావించిన పశ్చిమబెంగాల్‌లో కూడా కమలం పార్టీ కనీసం 6 సీట్లను కోల్పోయింది. గతంలో 18చోట్ల గెలవగా.. ఈ సారి 12తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా ఒక సీటు కోల్పోయింది. ఇవి మొత్తం తృణమూల్ కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి.

### కన్నడనాట ఆధిక్యం కోల్పోయి..

భాజపాకు దక్షిణాదిన బలమైన పట్టున్న రాష్ట్రం కర్ణాటక. ఇక్కడ మొత్తం 28 సీట్లుండగా.. గతంలో ఎన్‌డీఏ 26 గెలుచుకొంది. ఇటీవల జేడీఎస్ కూడా చేరడంతో ఆ బలం 27కు పెరిగింది. కానీ, 2024 ఎన్నికల ఫలితాల్లో మాత్రం భాజపా మిత్రపక్షాల బలం 19కే పరిమితమైంది. మిత్రపక్షమైన జేడీఎస్ గతంలో కంటే ఒక సీటు అదనంగా గెలుచుకోవడమే ఇక్కడ ఊరట.

### మహారాష్ట్రలో ముడుచుకుపోయిన కమలం..

మహారాష్ట్రలో కూడా గత ఎన్నికలతో పోలిస్తే ఎన్‌డీఏ తీవ్రంగా దెబ్బతింది. 2019లో అక్కడ 41 సీట్లలో కూటమి విజయం సాధించింది. వీటిల్లో భాజపాకు 23.. శివసేనకు 18 స్థానాలు వచ్చాయి. కానీ, ఈసారి చీలిన పార్టీలతో కూటమి కట్టి.. 18 వద్దే ఆగిపోయింది.

### హరియాణాలో సగానికి సగం..

2019 ఎన్నికల్లో హరియాణాలో 10 స్థానాల్లో భాజపా క్లీన్‌స్వీప్ చేయగా.. ఈసారి మాత్రం బలం 5కు పడిపోయింది. ఇక్కడ హస్తం భారీగా పుంజుకొంది.

## అయోధ్యలో బీజేపీ ఓటమి

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** ఉత్తర్ ప్రదేశ్ లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సమాజ్‌వాదీ పార్టీ-కాంగ్రెస్‌తో కూడిన విపక్ష ఇండియా కూటమి నుంచి కాషాయ పార్టీ చిత్తుగా ఓడించింది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేపట్టడంతో ఈసారి 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తామనే నినాదంతో హోరెత్తించిన కాషాయ పార్టీకి స్వయంగా అయోధ్యలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అయోధ్య ఫైజాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో ఉండగా ఈ స్థానంలో ఎస్పీ అభ్యర్థి విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్‌పై ఎస్పీ అభ్యర్థి అవధేష్ ప్రసాద్ 54,567 ఓట్లతో విజయం సాధించారు. అయోధ్య రామ మందిరం ఫైజాబాద్ జిల్లాలోకే వస్తుంది. ఒకప్పుడు ఈ ప్రాంతాన్ని ఫైజాబాద్ అనే పిలిచేవారు. 2018 తర్వాతనే అయోధ్యగా పిలుస్తున్నారు. కౌంటింగ్ మొదలైన దగ్గర నుంచీ బీజేపీ అభ్యర్థి వెనుకంజలోనే ఉన్నారు. మరోవైపు అవధేష్ ఆధిక్యంలో కొనసాగారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఫైజాబాద్‌లో ప్రచారం నిర్వహించారు. అప్పుడే అవధేష్ గెలుస్తారని ఆయన అన్నారు.

# నల్గొండలో కాంగ్రెస్ సునామీ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** నల్గొండ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ప్రభంజనం సృష్టించారు. రాజకీయ దిగ్గజం కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి కొడుకుగా ఎన్నికల బరిలోకి దిగిన రఘువీర్ రెడ్డి అఖండ విజయాన్ని సాధించారు. బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిపై ఏకంగా 5.59 లక్షల మెజార్టీతో గెలుపు బావుటా ఎగరేసి.. రికార్డు సృష్టించారు. తెలంగాణ చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ ఖావటం విశేషం. నల్లగొండ అంటే కాంగ్రెస్ కంచుకోటగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో మరోసారి రుజువైంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా సైదిరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి పోటీ పడ్డారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో రఘువీర్ రెడ్డి ఏకపక్షంగా దూసుకుపోయారు.



### అత్యధిక మెజార్టీ రికార్డ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక మెజార్టీ సాధించిన పార్లమెంటు సభ్యుడు పీవీ నర్సింహారావు రికార్డు ఉంది. ఇప్పటి వరకు దేశంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎంపీల్లో మూడో వ్యక్తి కూడా ఆయనే. 1991లో కర్నూలు జిల్లాలోని నంద్యాల లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో పీవీ 5.8 లక్షల పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి బంగారు లక్ష్మణ్‌పై గెలుపొందారు. కాగా.. 2011లో కాంగ్రెస్ నుంచి కడప ఎంపీగా పోటీ చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 5.43 లక్షల మెజార్టీ సాధించగా.. ఇపుడు ఆయన రికార్డును రఘువీర్ రెడ్డి బ్రేక్ చేశారు. ప్రస్తుత సమాచారం ప్రకారం దేశంలో రికార్డు మెజారిటీ సాధించిన ఆరో ఎంపీగా రఘువీర్ రెడ్డి ఉన్నారు.

### కార్యకర్తల కష్టం వెలకట్టలేనిది – మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

రఘువీర్ ని 5.50 లక్షల ఓట్ల పైచిలుకు అత్యధిక మెజారిటీ తో గెలిపించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. భువనగిరిలో 2లక్షల పై చిలుకు మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిచాడని పేర్కొన్నారు. అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం. మంత్రి ఉత్తమ్, నేను జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం. కాంగ్రెస్ 9 నుంచి 12 స్థానాలు వస్తాయి అనుకున్నామన్న కోమటిరెడ్డి.. రఘువీర్ కి ఇంత భారీ మెజార్టీ రావడంలో కాంగ్రెస్ కార్యకర్తల కష్టం వెలకట్టలేనిది అని అన్నారు.

## రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగిద్దాం

▸▸ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు రేవంత్ అభినందనలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల సమరంలో ఎన్డీయే కూటమి భారీ ఆధిక్యం కైవసం చేసుకోవడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు కూటమి అభ్యర్థులు, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించినందుకు అభినందనలు చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ప్రగతిపథంలో పయనించాలని సీఎం ఆకాంక్షించారు. ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగిద్దామని, సమస్యలు పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథం వైపు సాగుదామని ఆయన కోరారు.

## అమేఠీలో స్మృతి ఇరానీకి షాక్

▸▸ కిశోరీ లాల్ శర్మ చేతిలో 1.5లక్షల ఓట్ల తేడాతో స్మృతి ఇరానీ ఓటమి

▸▸ శర్మకు ప్రియాంక అభినందనలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో :** ఉత్తర్ ప్రదేశ్ లోని అమేఠీలో కేంద్రమంత్రి స్మృతి ఇరానీకి షాక్ తగిలింది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి, గాంధీ కుటుంబానికి నమ్మకస్థుడైన కిశోరీ లాల్ శర్మ సమీప అభ్యర్థి స్మృతి ఇరానీపై 1.5లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించారు. తమ పార్టీ కంచుకోట అయిన అమేఠీ స్థానాన్ని కాంగ్రెస్ తిరిగి చేజిక్కించుకుంది. ఈ విజయంపై ఆ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ ఆనందం వ్యక్తం చేశారు. 'కిశోరీ లాల్ భయ్యా మీరు గెలుస్తారని నాకు తెలుసు. మీ విషయంలో నేనెప్పుడూ సందేహించలేదు. మీకు, నియోజకవర్గంలోని నా ప్రియమైన సోదరసోదరీమణులకు అభినందనలు' అని ఎక్స్ వేదికగా స్పందించారు. దశాబ్దాల తర్వాత గాంధీ కుటుంబం నుంచి 2019లో అమేఠీ సీటును స్మృతి ఇరానీ కైవసం చేసుకున్నారు. ఇప్పుడు గాంధీల కుటుంబానికి నమ్మకస్థుడైన శర్మ చేతిలో ఇరానీ ఓడిపోయారు

## గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ బోణీ

▸▸ బనస్కాంత లోక్‌సభ జెనిబెన్ ఠాకూర్ గెలుపు




**విశాలభారతి, నేషనల్ బ్యూరో :** ప్రధాని నరేంద్రమోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ బోణీ చేసింది. బనస్కాంత లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెనిబెన్ ఠాకూర్ తన సమీప బీజేపీ ప్రత్యర్థి రేఖా చౌదరిని ఓడించారు. మంగళవారం లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో బనస్కాంత లోక్ సభ స్థానం నుంచి జెనిబెన్ ఠాకూర్.. తన బీజేపీ ప్రత్యర్థి రేఖా చౌదరిపై 30 వేల మెజారిటీతో విజయం సాధించారు. 2014, 2019 ఎన్నికల మాదిరిగా మూడోసారి మొత్తం 26 స్థానాలను తన ఖాతాలో వేసుకోవాలన్న బీజేపీ లక్ష్యానికి కాంగ్రెస్ పార్టీ గండి కొట్టింది. బనస్కాంత లోక్ సభ స్థానం బీజేపీకి సంప్రదాయంగా పెట్టని కోట. 2019 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పార్బాత్‌భాయి పటేల్.. తన సమీప కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి పార్థీ భాటోల్ మీద 3.68 లక్షల మెజారిటీతో విజయం సాధించారు. 2014 ఎన్నికల్లోనూ బీజేపీ గెలుపొందింది.

## ఆ విషయంలో నా లెక్క తప్పింది

▸▸ ఏపీ ఎన్నికల ఫలితాలపై జ్యోతిష్యుడు వేణుస్వామి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ మాత్రమే కాకుండా కొందరు జ్యోతిష్యులు కూడా అంచనా వేస్తుంటారు. గ్రహాల బలాలు, జాతకాలను బట్టి ఎన్నికల్లో గెలుస్తారో లేదో చెబుతుంటారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర, కేంద్ర ఎన్నికలపై ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామి అంచనా వేసి చెప్పారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఏపీలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి గెలుస్తారని, దేశంలో మోదీ ప్రభావం తగ్గుతుందని చెప్పారు. కానీ శనివారం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికే అధికారం పట్టం కట్టాయి. ఏకపక్ష విజయంతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు సర్వేలన్నీ ఢంకా బజాయించాయి. దీంతో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తప్పుబడుతూ వేణుస్వామి కామెంట్స్ చేశారు. అయితే తాజా ఫలితాల్లో రాష్ట్రంలో కూటమి విజయం సాధించటంతో తన జోస్యంపై వేణుస్వామి స్పందించారు. ఈ నేపథ్యంలో ఓ వీడియో విడుదల చేశారు. ఏపీలో జగన్ మోహన్‌రెడ్డి గెలుస్తారని భావించాననీ, ఈ విషయంలో తన లెక్క తప్పిందని అన్నారు. తనకున్న పరిజ్ఞానం, విద్యను అనుసరించి అభిప్రాయాన్ని మాత్రమే వెల్లడించానని వీడియోలో పేర్కొన్నారు. పోటీ చేసిన వారి జాతకాన్ని ఆధారంగా చేసుకుని ఫలితాలను చెప్పానన్న ఆయన, తాను చెప్పింది వంద శాతం తప్పని అంగీకరిస్తున్నట్లు తెలిపారు.



## యూపీలో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ

**విశాలభారతి, నేషనల్ బ్యూరో :** ఉత్తరప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రామ జపం ఏ మాత్రం వర్కవుట్ కాలేదని లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు అయోధ్య రామాలయం ప్రారంభించినప్పటికీ, బీజేపీకి ప్రతికూల పరిస్థితులే ఎదురయ్యాయి. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఘోర పరాభవం ఎదురైంది. చివరకు అయోధ్యలోనూ బీజేపీ ఓటమి పాలయింది.

### బీజేపీకి చెక్ పెట్టిన ఎస్పీ

80 లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి 37 స్థానాలు మాత్రమే కైవసం చేసుకుంది. గతంలో 60కి పైగా సీట్లను సాధించింది. ఇక ఇండియా కూటమి 42 స్థానాల్లో విజయం సాధించింది. యూపీలో బీజేపీకి సమాజ్‌వాదీ పార్టీ గట్టి పోటీనిచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ 37 స్థానాల్లో జయకేతనం ఎగురేయగా, కాంగ్రెస్ పార్టీ 6 స్థానాలను సాధించింది. బీజేపీ 33 స్థానాల్లో, దాని మిత్రపక్షం ఆర్ఎల్డీ రెండు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆజాద్ సమాజ్ పార్టీ, అప్నా దళ్ ఒక్కో స్థానంలో విజయం సాధించాయి.

### మోదీ భారీ ఆధిక్యానికి గండి

వారణాసిలో నరేంద్ర మోదీ అతి తక్కువ మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ మోదీకి గట్టి పోటీనిచ్చారు. లక్నోలో రాజ్‌నాథ్ సింగ్ విజయం సాధించారు. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, ఆయన భార్య డింపుల్ యాదవ్ కన్నౌజ్, మెయిన్‌పురిలో భారీ విజయాన్ని సాధించారు. రాహుల్ గాంధీ రాయ్‌బరేలీలో గెలుపొందారు. అమేథిలో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీకి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరి లాల్ శర్మ ఓడించారు. అయోధ్య జిల్లాలోని ఫైజాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్ ఓడిపోయారు. సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి అవదేశ్ ప్రసాద్ 50 వేలకుపైగా మెజార్టీతో విజయం సాధించారు.

### ఓట్లను చీల్చిన మాయావతి


ఎస్పీ-కాంగ్రెస్ కూటమికి మేలు చేసే అభ్యర్థులను మాయావతి రంగంలోకి దించారు. దీంతో బీజేపీ చాలా నష్టపోయింది. ఇది కూడా దళితుల ఓట్లలో భారీ విభజనకు దారి తీసింది. ముఖ్యంగా పశ్చిమ యూపీలో బీఎస్పీ అభ్యర్థులు బీజేపీకి చాలా నష్టం కలిగించారు. ఈ కారణంగానే మీరట్, ముజఫర్ నగర్, చందౌలీ, ఖేరీ, ఘోసీ లోక్‌సభ స్థానాలలో గట్టి పోటీనిచ్చింది.

### రాజ్యాంగాన్ని మార్చడంపై చర్చ

ప్రధాని నరేంద్ర మోడీ 400 దాటాలనే నినాదం ఇచ్చిన వెంటనే, రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఉన్నందున 400 దాటడం అవసరమని కొందరు బీజేపీ నేతలు చెప్పడం ప్రారంభించారు. కాంగ్రెస్, ఎస్పీలు రిజర్వేషన్‌తో ముడిపెట్టాయి. రాజ్యాంగాన్ని మార్చేందుకు, రిజర్వేషన్లను అంతం చేసేందుకు బీజేపీకి ఇన్ని సీట్లు కావాలని పేర్కొన్నారు. ఈ వార్త దళితులు, ఓబీసీలలో చాలా వేగంగా వ్యాపించి ఫలితం ఓట్ల రూపంలో వచ్చింది. చాలా చోట్ల దళితులు ఎస్పీ-కాంగ్రెస్ కూటమికి భారీ విజయాన్ని కట్టబెట్టారు.

## 10లక్షల మెజార్టీతో ఇందౌర్ అభ్యర్థి శంకర్ లల్వానీ అభ్యర్థి ఘన విజయం

- రెండో స్థానంలో నోటా
- చివరి నిమిషంలో కాంగ్రెస్ నామినేషన్ వెనక్కి



**విశాలభారతి, నేషనల్ బ్యూరో :** లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేత శంకర్ లల్వానీ సరికొత్త చరిత్ర సృష్టించారు. మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్ స్థానం నుంచి ఆయన ఏకంగా 10,08,077 ఓట్ల అఖండ మెజార్టీతో విజయం సాధించారు. ఈ స్థానం నుంచి మొదట పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో నామినేషన్ వెనక్కి తీసుకున్నారు. లోక్‌సభ చరిత్రలో ఇప్పటివరకు బీజేపీ నాయకురాలు ప్రీతమ్ ముండే పేరుతో అత్యధిక మెజార్టీ రికార్డు (6.9లక్షలు) ఉండగా శంకర్ లల్వానీ దాన్ని అధిగమించారు. ఇక ఈ నియోజకవర్గం నుంచి రెండో స్థానంలో నోటా ఉంది. దాదాపు 2.18 లక్షల ఓట్లు వచ్చాయి. దీంతో ఇందౌర్ నోటాకు అత్యధికంగా ఓట్లు పడిన స్థానంగా రికార్డుకెక్కింది.



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసిన రెండు చోట్లా ఘన విజయం సాధించారు. కేరళలోని వయనాడ్‌లో వరుసగా రెండోసారి గెలుపొందారు. తన సమీప సీపీఐ అభ్యర్థి యానీ రాజాపై 3.5లక్షలపైగా మెజార్టీ సాధించారు. అటు ఉత్తర్రప్రదేశ్‌లోని తమ కంచుకోట రాయ్‌బరేలీలో 3.7లక్షల పైచిలుకు ఓట్ల ఆధిక్యంతో జయకేతనం ఎగురవేశారు. రెండు స్థానాల్లో విజయం సాధించిన రాహుల్ ఏ స్థానానికి రాజీనామా చేస్తారనే ప్రశ్న ఇప్పుడు అందరిలో నెలకొంది. మరి రాహుల్ గాంధీ ఏ స్థానాన్ని వదులుకుంటారో చూడాలి.

## మూడోసారి ప్రధానిగా మోదీ

**– 292 మ్యాజిక్ ఫిగర్‌ను క్రాస్ చేసిన ఇండియా కూటమి 233 స్థానాలు**



**విశాలభారతి, నేషనల్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని %చీణూ% కూటమి 292 స్థానాల్లో గెలిచింది. బీజేపీ 240, తెలుగుదేశం 16, జేడీయూ 12, శివసేన శిందే వర్గం 7, ఎల్జేపీ రామ్‌విలాస్ పాశ్వాన్ వర్గం 5, జనసేన 2, జేడీఎస్ 2, ఆరెల్డీ 2 సీట్లలో విజయం సాధించాయి. ప్రతిపక్ష ఇండియా కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 99, సమాజ్‌వాదీ 37, తృణమూల్ కాంగ్రెస్ 29, డీఎంకే 22, శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గం 9, ఎన్సీపీ శరద్‌పవార్ వర్గం 7, ఆర్జేడీకి 4, సీపీఎం 4, ఆమ్ ఆద్మీ పార్టీ 4 స్థానాలు గెలిచాయి. లోక్‌సభ ఎన్నికల్లో %చీణూ% కూటమి అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమైనప్పటికీ ప్రతిపక్ష కూటమికి %చీణూ%కు మధ్య సీట్ల సంఖ్యలో అంతరం తక్కువగానే ఉంది. మూడోసారి మోదీ సర్కార్ కొలువు దీరడానికి మిత్రపక్షాలపై బీజేపీ ఆధారపడాల్సి ఉంది. ఈసారి బలమైన ప్రతిపక్షంతో కేంద్రంలో ప్రభుత్వానికి చిక్కులు తప్పవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా 80 లోక్‌సభ స్థానాలు ఉన్న ఉత్తర్ ప్రదేశ్‌లో బీజేపీ, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ జరిగింది. 80 స్థానాలు మావే అనుకుంటే ప్రతిపక్ష కూటమి అంతతేలిగ్గా వదల్లేదు. బీజేపీ 37 చోట్లే గెలవగా ఇండియా కూటమి 42 స్థానాలను కైవసం చేసుకుంది. 48 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్న మహారాష్ట్రలో కూడా బీజేపీ కూటమి అనుకున్న రీతిలో ప్రజల మద్దతు కూడగట్టలేకపోయింది. శివసేన, %చీజ్రూ% చీలిక పార్టీలతో మహాయుతి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీజేపీ కూటమి కంటే శివసేన ఉద్ధవ్ వర్గం, శరద్ పవార్ ఎన్సీపీ పార్టీతో కలిసి కాంగ్రెస్ ఏర్పాటు చేసిన మహావికాస్ అఘాడీ ఎక్కువ స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్రలో ఎన్డీఏ 17, ఇండియా కూటమి 30 చోట్ల గెలిచాయి. రాజస్థాన్‌లోనూ బీజేపీ ఆశించిన ఫలితాలను రాబట్టలేకపోయింది. ఇటీవలే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కమలదళం 25 లోక్‌సభ స్థానాలకుగాను 14 చోట్లే గెలిచింది. 10 చోట్ల ఇండియా కూటమి గెలిచి పట్టు నిలుపుకుంది. బంగాల్‌లో తృణమూల్‌ను గట్టి దెబ్బకొట్టాలని భావించిన కమలదళం ఎన్నికల్లో గట్టి అభ్యర్థులనే నిలిపింది. మెజార్టీ స్థానాలు గెలుస్తామని ధీమాను కనబరిచింది. కానీ అధికార టీఎంసీ బీజేపీని గట్టిగానే నిలువరించింది. 29 స్థానాల్లో గెలిచింది. బీజేపీ 12 స్థానాల్లో గెలిచింది. కాంగ్రెస్ ఒక చోట విజయం సాధించింది. గతంలో సత్తాచాటని దక్షిణాదిలోనూ ఈసారి మెరుగైన స్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తంచేసిన బీజేపీకి మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. తమిళనాట బీజేపీ ఒక్క స్థానం కూడా గెలవలేదు. తమిళనాడులో 39కి ఇండియా కూటమి 38 స్థానాల్లో విజయం సాధించింది. కేరళలో మాత్రం బీజేపీ ఒక స్థానం గెలుచుకుంది. ఇండియా కూటమి 18 సీట్లలో విజయం సాధించింది. ఇతరులు ఒక చోట గెలిచారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్డీయే మెరుగైన ఫలితాలు దక్కించుకుంది. ఒడిశాలో అనుకున్న ఫలితాలు రాబట్టడంలో బీజేపీ సఫలమైంది. ఒడిశాలో 79 స్థానాలు గెలుచుకునే దిశగా అడుగులు వేస్తోంది. 21 లోక్‌సభ స్థానాల్లో 19 చోట్ల ఆధిక్యంలో నిలిచి అధికార బీజేడీని బీజేపీ పెద్ద దెబ్బకొట్టింది. లోక్‌సభలో 543 స్థానాలు ఉండగా సూరత్ లోక్‌సభ స్థానం భాజపాకు ఏకగ్రీవమైంది. ఫలితంగా 542లోక్‌సభ స్థానాలకే పోలింగ్ నిర్వహించారు.



## సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**దేవరుప్పుల విశాలభారతి :** వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య భారీ మెజారిటీతో విజయం సాధించగా దేవరుప్పుల మండలకేంద్రంలోని జనగామ-సూర్యాపేట రహదారి చౌరస్తాలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆద్వర్యంలో టపాసులు పేల్చి,ఆనందంతో రంగులు చల్లుకొని కిలో మీటర్ మేర డిజె పాటలకు స్టెప్పులేస్తూ సంబురాలు జరుపుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా నల్ల శ్రీరాములు మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గం నుంచి పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి కడియం కావ్య కు భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు తెలుపుతున్నానని,రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రతో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మాండమైన తీర్పునిచ్చాం ని,త్వరలో రాహుల్ గాంధీ భారత దేశ ప్రధాని కాబోతున్నాడని తెలిపారు.

## టిడిపి కార్యకర్తల్లో సంబరాలు



**అనంతగిరి, విశాలభారతి :** మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో టిడిపి కార్యకర్తల సంబరాలు అంబరాలను అంటింది. ఏపీలో టిడిపి ఘనవిజయం సాధించడంతో పొనుగోటి హేమంత్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం అయిన విషయం తెలిసింది. దేనికి భయపడకుండా తలవంచకుండా, వైసిపి కార్యకర్తలకు దీటుగా నిలబడి, ప్రతి పేద వాడి తరపున పోరాడిన వ్యక్తి కి ఈరోజు గెలుపు ఇవ్వడం ఆనందదాయకమైన విషయమని అన్నారు.

## ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన ముసుకు శ్రీనివాసు రెడ్డి



**సూర్యాపేట, విశాలభారతి :** అనంతగిరి మండల కేంద్రలో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీరా రెడ్డి విజయాన్ని అందుకున్నందుకు మండలంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసు రెడ్డి మాట్లాడుతూ అనంతగిరి మండలం నుండి రఘువీర రెడ్డి గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్క నాయకులకు ప్రతి ఒక కార్యకం లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అనంతగిరి మండలం నుండి 10,166 ఓట్లతో భారీ మెజార్టీ ఇచ్చిన మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క నాయకుడి పైన అభిమానం చూపిస్తున్నందుకు ఎంతో ఆనందకరంగా ఉందని ఆయన అన్నారు అదేవిధంగా ప్రజలు మా మీద చూపుతున్న ప్రేమకు కాంగ్రెస్ తరపున ప్రతి ఒక్క పథకాన్ని ప్రజలకు అందేలాగా చొరవ తీసుకుంటానని తెలియజేశారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి పలాభిషేకం

**చౌటుప్పల్, విశాలభారతి :** మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో నారా నందమూరి అభిమానులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో కూటమి గెలుపు సందర్భంగా బాణాసంచాలు కాల్చి స్వీట్స్ తినిపించుకొని నందమూరి తారక రామారావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రంలో దేప శ్యాంసుందర్ ముదిరాజ్ దేప నాగేష్ అత్తపురం భూపాల్ రెడ్డి మునుకుంట్ల నర్సింహ్మా బుర్ర ముత్యాలు పబ్బు శ్రీనివాస్ యండి సాదిక్ అయోధ్య శెకర్ బిక్షపతి సాయి నేత విజయ్ లింగస్వామి బంటి తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క సీటు రాని వ్యక్తి ప్రధాని అవుతాడట

- బీఆర్ఎస్ సార్‌కు కర్రు కాల్చి వాత పెట్టిన తెలంగాణ ప్రజలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే నైతిక విజయం
- వనపర్తి ఎమ్మెల్యే పదవి ఎవడబ్బ సొత్తు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి విశాల భారతి :** సారు కారు పదహారు.. దేశ్ కి నేత తానే ప్రధాని అంటూ తెలంగాణ ను నట్టేట ముంచిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టి ఒక్క ఎంపీ కూడా సీటు దక్కకుండా తీర్పు ఇచ్చారని, అలాంటి వ్యక్తి ప్రధాని అవుతానని బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా దేశం మొత్తం పర్యటించడం సిగ్గు చేటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో నాగర్ కర్నూల్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తు సాయంత్రం రాజీవ్ చౌక్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో కంటికి కనిపించకుండా పోతుందని ఆయన అన్నారు. కర్రు కాల్చి వాత పెడితే కారు తుక్కు తుక్కై స్క్రాప్ కు కూడా పనికి రాకుండా పోయిందన్నారు. గత రెండు



రోజుల క్రితం వెలువడిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే నైతిక విజయం అని, 1200 ఓట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఉంటే అందులో 684 ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాధించి నైతిక విజయాన్ని సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటి దొంగల పని పట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని, ఎంపీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మెజార్టీ వస్తే మేఘారెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ప్రభుత్వంలో మంచి పేరు వస్తుందన్న కుట్రతో కొంతమంది ఇంటి దొంగలు, బీఆర్ఎస్‌లో బయటి దొంగలు కలిసి పెద్ద ఎత్తున కుట్రలు పన్నినప్పటికీ వనపర్తి నియోజకవర్గంలో 5వేల ఓట్ల మెజార్టీని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే పదవి ఎవడబ్బ సొత్తు అని ఎన్నికల కురుక్షేత్రంలో పోటీ చేసి వనపర్తి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా తాను ఎన్నికైతే తనపై విష ప్రచారం చేస్తారా అంటూ ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందని, దేశ ప్రజలకు నమ్మకం ఏర్పడి 233 ఎంపీ స్థానాలను ఇండియా కూటమికి కట్టబెట్టారని ఆయన అన్నారు. ఈ కర్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కౌన్సిలర్ వెంకటేష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో పాసైన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు..



**ధర్పల్లి విశాల భారతి :** విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని వాడి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుందేళ్ళ ప్రభు అన్నారు. 2023- 2024 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో ప్రతిభ పురస్కారాలు అందజేసినట్లు తంగెల్ల రాజన్న మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు నితిన్ అన్నారు. మంగళవారం తంగెల్ల రాజన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాడి గ్రామంలోని గ్రామాభివృద్ధి కమిటీ కార్యాలయంలో ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ ప్రభు హాజరయ్యారు. ఆయనతో పాటు రొండ్ల గంగారెడ్డి, కాటం బాల్ నర్సయ్య, పెద్దలు దండోల్ల నర్సయ్య, సుంకరి గంగబాపు, కర్క (పటెండ్ల ) రాములు, కుందెలు ఎర్రన్న, భూమయిగారి మోహన్ రెడ్డి, తెడ్డు భాస్కర్, కట్ట మోహన్, భూమయిగారి సాయిరెడ్డి, తోట ప్రసాద్ పడకంటి మహేందర్, తెడ్డు భూమేష్, జిన్న సాయిలు పాల్గొన్నారు. అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాడి గ్రామంలో ఏర్పాటు చేసి తన తండ్రి జ్ఞాపకార్థం శివ కార్యక్రమాలు చేయడం గ్రామానికి గర్వకారణం అని, ఇలాంటి కార్యక్రమాలకు మా సపోర్టు ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా అద్యక్షులు నితిన్ మాట్లాడుతూ.. మా తండ్రి జ్ఞాపకార్థం వాడి గ్రామానికి చెందిన 10 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తంగేళ్ళ రాజేశ్వర్, గంగాధర్, శ్యామల, రాజమణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకే పట్టం కట్టిన ప్రజానీకం

- పేటలో టీడీపీ విజయోత్సవ సంబురాలు

సూర్యాపేట, విశాలభారతి: చంద్రబాబు కే ప్రజలు పట్టం కట్టారని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి నాతాల రాంరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం వాణిజ్య భవన్ వద్ద ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి టపాసులు కాల్చి విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ బిడ్డగా జగన్మోహన్ రెడ్డి కి ఆంద్రప్రవేశ్ ప్రజలు ఐదేళ్ళు అధికారం కట్టబెడితే అధికారాన్ని దుర్వినియోగం చేశాడన్నారు. అందుకే ఆంద్ర ప్రదేశ్ ప్రజలంతా ఒక్కటై ఒకే మాట మీద చంద్రబాబును గెలిపించుకున్నారని అన్నారు. దేశ చరిత్రలో ఎవరూ ఓడి పోని విధంగా వైఎస్సార్సిపి ఓడి పోయినదన్నారు. ఆంద్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబు పాలనే మాకు శ్రీరామరక్ష అని నమ్మి తెలుగుదేశం పార్టీ కూటమిని గెలిపించడం జరిగిందన్నారు. పార్టీ గెలుపుకోసం చంద్రబాబు ఎంతో కృషి చేశారని అందుకే పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చిందన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో ఇక ఆంద్రప్రదేశ్ లో చంద్రబాబు చూపిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గాజుల వెంకన్న, పెన్పహాడ్, ఆత్మకూర్.ఎస్ మండలాల అధ్యక్షులు చెరుకుపల్లి సైదులు, ఏర్పుల లింగయ్య,గోవిందా చారి,రామాచారి, నాగభూషణచారి, ఎన్టీఆర్ అభిమాని నర్సింగ్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

- వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా గంధం ప్రశాంత్

**వనపర్తి విశాల భారతి :** విక్రయదారుల నుంచి కొనుగోలు చేసే ప్రతి ఒక్క వినియోగదారుడు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, ఎక్కడ కొన్నా రసీదు తీసుకోవాలని వినియోగదారుల హక్కుల జిల్లా అధ్యక్షుడు గంధం ప్రశాంత్ అన్నారు. మంగళవారం వినియోగదారుల హక్కుల సంస్థ నూతనంగా వనపర్తి జిల్లా అధ్యక్షుడిని, కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు హరిబాబు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదగా గంధం ప్రశాంత్ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ,



ఇతరులు జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులుగా నియామక పత్రాలు అందుకున్నారు, ప్రతి జిల్లాలో ప్రతి వినియోగదారుడు తనకున్న హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి మార్కెట్లో కొనుగోలు విషయంలో ఎటువంటి అవకతవకలు , మోసాలు జరిగిన ప్రశ్నించే విధంగా ఎదగాలని, కొనుగోలు విషయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వినియోగదారులు ఎక్కడైనా సరే మోసపోతే సలహాలు సూచనలుకై మా సంస్థను ఆశ్రయించాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ.. జిల్లాలో కమిటీనీ మరింత బలోపేతం చేస్తానని అలాగే వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అవగాహన కల్పించి , వినియోగదారులకు జరిగే అన్యాయాలపై నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి శివకుమార్, వందల రవి యాదవ్, కృష్ణ, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూయల్ బాక్స్ రెస్టారెంట్ లో తింటే బాక్స్ బద్దలే







## ▸▸ హొటల్ ఫుడ్ తింటే హాస్పిటల్‌కు వెళ్లాల్సిందేనా?

## ▸▸ మదీనాగూడ మైత్రీ నగర్ లో తిన్నారో...పోయారే.

**శేరిలింగంపల్లి,విశాలభారతి :** వీకెండ్ కదా అని.. సరదాగా ఫ్యామిలీతో ఓ మంచి ఫ్యామిలీ రెస్టారెంట్‌కి డిన్నర్‌కు వెళ్దామని ప్లాన్ చేసుకుంటున్నారా? అయితే తస్మాత్ జాగ్రత్త.. అలాంటి ఆలోచన చేశారో.. తిన్నతిండికి రెస్టారెంట్‌లో కాదు, దగ్గర్లో ఉన్న ఆస్పత్రిలో లక్షల బిల్లు కడుతారు. పైన పటారం లోనలొటారం అన్నట్టుగా మారిన ఫుడ్‌సెంటర్లలో... మనం ఎంత డేంజరస్ ఫుడ్ తింటున్నామనే విషయం.. తాజాగా అధికారుల దాడుల్లో వెలుగు చూసింది. ఈ విషాహారం తిని ఎంతమంది అనారోగ్యాల పాలవుతున్నారో లెక్కేలేదు. మరి, దీనికి కారణం ఎవరు? నిర్లక్ష్యం ఎవరిది..?

### ఏం తినేటట్టు.. ఏం కొనేటట్టు లేదు

%ఇదేదో ఆకాశాన్నంటిన నిత్యావసరధరలను ఉద్దేశించి చెబుతున్న మాట కాదు. జిగేల్ జిగేల్‌మనే లైట్లతో వెలిగిపోతున్న బడాబడా రెస్టారెంట్లు,హొటళ్లు, ఫుడ్‌సెంటర్లలో జరుగుతున్న కల్తీ కహానీ. ఈ మధ్య ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహిస్తున్న వరుస రైడ్స్‌లో.. ఫుడ్‌లవర్స్‌కే కాదు, సాధారణ జనాలకూ దిమ్మ తిరిగిపోయేలా విషయాలు వెలుగులోకి వచ్చాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా.. చాలా హొటెల్స్‌లో కుళ్లిన పదార్థాలతో ఆహారాన్ని సిద్ధం చేస్తున్నారని నిర్ధారించారు తనిఖీ అధికారులు. కనీస శుభ్రత పాటించకుండా%శ% రోజుల తరబడి స్టోర్‌చేసిన మాంసాన్ని వేడివేడిగా వడ్డిస్తూ జనాల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నట్టు తేల్చారు.ఇప్పటికే పలువురు బాధితులు తమకు అనారోగ్య స్థితికి కారణమైన హొటెల్స్‌పై కేసులు కూడా నమోదు చేశారు. ఇదిలా ఉండగా తాజాగా మదినగూడలోని మైత్రీ నగర్ ఫేజ్ 2లో ఫ్యూయల్ బాక్స్ పేరుతో నిర్వహిస్తున్న రెస్టారెంట్ కిచెన్ లో అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తోంది.కుళ్లిన కూరగాయలు,ఫ్రిజ్ లో రోజుల తరబడి నిల్వ ఉంచిన పదార్థాలతో వండి కస్టమర్లకు వడ్డిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కూరగాయలు,ఉల్లిపాయలు పచ్చిమిర్చి,కటింగ్ చేసిన చెత్తను తరలించకుండా కిచెన్ లోనే రోజుల తరబడి నిల్వ ఉంచి వాటిని అలానే వదిలేస్తున్నారు.దీంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొని దుర్వాసన వెదజల్లుతుంది.అలాగే కిచెన్ లో స్టీల్ బల్లపై వేజ్ పలావ్ పెట్టి చేతులకు ఎలాంటి గ్లౌజ్ లు వేసుకోకుండా పార్సిల్ చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారు.ఈ రెస్టారెంట్ లో మచ్చుకైనా సుచి,శుభ్రత పాటించడం లేదని కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అక్కడే వంట చేయడం,పాత్రలు శుభ్రం చేయడం, మురుగు నీరు పారడంతో కంపు కొడుతూ భరించలేని దుర్వాసన వెదజల్లుతుంది.రెస్టారెంట్ బిల్లింగ్ కౌంటర్ వద్ద కూర్చునే రెస్టారెంట్ సిబ్బంది ముక్కును మూసుకొని కస్టమర్ల ఆర్డర్లను స్వీకరిస్తున్న దృశ్యం చూసి ఇక్కడకు వచ్చే కస్టమర్లు అటునుంచి అటే వెనుతిరిగి వెళ్తున్నారు. కనీసం టాయిలెట్ కి వెళదామన్న ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి.టాయిలెట్ లను చూస్తే తినది కాస్త కక్కల్సిందేనని వాపోతున్నారు కస్టమర్లు. జిహెచ్ఎంసి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్ లో రెస్టారెంట్ ను ఏర్పాటు చేసి వ్యాపారాన్ని నిర్వహిస్తున్న రెస్టారెంట్ నివాహకులు కస్టమర్లకు ఎలాంటి కనీస వసతులు కల్పించకుండా ధనార్జనే పరమావధిగా భావిస్తూ వ్యాపాన్ని నిర్వహిస్తున్నట్లు కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

### గల్లీకో హొటెల్... రోడ్డుకో రెస్టారెంట్

%విచ్చలవిడిగా వెలుస్తున్న ఫుడ్‌సెంటర్లు దీంతో విపరీతమైన కాంపిటీషన్ ఏర్పడింది. ఎలాగైనా సక్సెస్ కావాలని లాభాలబాట పట్టాలని కొన్ని హొటెల్స్ వికృతచేష్టలకు దిగుతున్నాయి. ఆహారం మిగిలితే పారేయకుండా స్టోరేజ్‌చేసి తర్వాతి రోజుకూడా కస్టమర్లకు వడ్డిస్తున్నారు. వాడిన నూనెలనే మళ్లీమళ్లీ వాడుతూ.. ఘోరమైన తప్పిదం చేస్తున్నారు. అయితే, ఆలస్యంగా మేల్కొన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇప్పుడు వరుస దాడులతో హడలెత్తిస్తున్నారు. హొటల్స్,రెస్టారెంట్ లన్నీ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) రూల్స్ పాటించాలని చెబుతున్నారు.

### కుళ్లిన అహారంతో అనారోగ్యం....!

కుళ్లిన ఆహారం తిని అనారోగ్యం పాలవుతున్నవారు.. ఆస్పత్రులకు భారీ సంఖ్యలో వస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. అపరిశుభ్రత, ప్రాసెస్ ఫుడ్, స్టోర్డ్ ఫుడ్‌ల కారణంగానే.. కడుపునొప్పి, లూస్ మోషన్స్.. మలంలో రక్తం రావడం.. నీరసించిపోవడం.. వంటి అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతు న్న రైడ్స్‌తో హైదరాబాద్‌లోని రెస్టారెంట్ల నిర్వాహకులంతా అప్రమత్తమయ్యారు. హొటెల్స్ యజమానులందరూ రూల్స్ పాటించాలని సూచిస్తున్నారు.గతంలోనూ ఇలాంటి రైడ్స్ చాలానే జరిగాయి. కానీ, హొటెల్స్‌లో జరుగుతున్న ఈ కల్తీ దందా తగ్గలేదు. లంచాలకు మరిగిన కొందరు అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం వల్లే ఈపరిస్థితులనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరి, ఈసారి పంథా మార్చిన అధికారులు.. పకడ్బందీగా చర్యలు తీసుకుంటారో? పాతకథే పునరావృతమవుతుందో వేచి చూడాలి.




దుర్వాసనతో ముక్కు మూసుకుని కస్టమర్ల ఆర్డర్లను స్వీకరిస్తున్న రెస్టారెంట్ సిబ్బంది.



మదిన గూడ లోని ఫ్యూయల్ బాక్స్ రెస్టారెంట్

# ముచ్చటగా మూడోసారి మోడీ



**కోదాడ, విశాలభారతి :** దేశ చరిత్రలోనే రికార్డు బద్దలు కొట్టి కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవుతున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డా మల్లెబోయిన అంజి యాదవ్ యాదవ్ అన్నారు. నేడు దేశవ్యాప్తంగా వెలువడుతున్న ఫలితాలను దృష్టిలో పెట్టుకొని కోదాడ పట్టణంలోనే అంజి యాదవ్ నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ అంజి యాదవ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుండి చూసుకుంటే నెహ్రూ రికార్డును బద్దలు కొట్టి మూడోసారి ప్రధాని అయిన ఘనత నరేంద్ర మోడీది అని అన్నారు. గణనీయంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పుంజుకుందని అధికార పార్టీకి ధీటుగా ఎంపీ స్థానాలు సాధించడంలో బిజెపి విజయం సాధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ఇప్పుడు పాలిస్తున్న పాలకుల మాయ మాటలు ఇక నమ్మే పరిస్థితి లేక బిజెపికి మద్దతు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే 2028 ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. దేశంలో మూడోసారి బిజెపికి ఇంత గణనీయమైన ఏమైనా మార్పు రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ప్రజలు మూడోసారి పట్టం కట్టారని అన్నారు. కోదాడ నియోజకవర్గంలో గత ఎన్నికలతో పోల్చుకుంటే గణనీయంగా బిజెపి ఓటు బ్యాంకు గ్రామస్థాయి నుండి పెరిగిందని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పటల్ నుండి రంగా థియేటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి రంగా థియేటర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణాల సాయి శర్మ, బుర్ర నవీన్, రౌత్ కళ్యాణ్, బి లచ్చు నాయక్, చింతకుంట్ల సతీష్, నాగేశ్వరరావు, రఘు, సతీష్, రాజశేఖర్, వెంకన్న, నవీన్, లింగయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభిందించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, విశాలభారతి:** తెలంగాణ పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు జూన్ 3 సోమవారం వచ్చానా నేపథ్యంలో పినపాక మండలంలో గల ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో స్టేట్ 5వ ర్యాంక్, అదేవిదంగా స్టేట్ 722 వ ర్యాంకులు వచ్చిన సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు క్యాంప్ ఆఫీస్ కు పిలిపించి ఇద్దరు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడు ఎలా ఐతే మంచి ర్యాంకులు సాధించారో ముందు ముందు కూడా ఇలాంటి విజయాలు ఎన్నో సాధించి మీ తల్లి దండ్రులకు, మీ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండీ యాకుబ్ షరీఫ్, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.



# చంద్రబాబే ఏపీలో ముఖ్యమంత్రి

**ఇబ్రహీంపట్నం ,విశాలభారతి :** ఏపీలో కూటమిదే గెలుపు చంద్రబాబే ముఖ్యమంత్రి అని తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. మంగళవారం వెలువడిన శాసన సభ ఎన్నికల ఫలితాల్లో ఏపీ లో తెలుగుదేశం కూటమి విజయం సాధించడంతో యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో ఆ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ వైసీపీ అబద్ధాలకు మారుపేరని, మాయమాటలు చెప్పి మోసం చేయడంలో వైసీపీకి ఎవరూ సాటిరారని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, అత్యధిక మెజార్టీతో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారని వారు గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నక్క మహేందర్ , పన్నీరు వెంకటేష్, గుండెమోని యాదయ్య, కొండాపురం యాదయ్య, నక్క వెంకటేష్, దాసు , శ్రీరాములు , ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి కార్యకర్తల సంబురాలు

**ధర్పల్లి విశాల భారతి :** నిన్న (మంగళవారం) వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో నరేంద్ర మోడీ ఘన విజయం సాధించారు. అలాగే నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ప్రత్యార్థులపై లక్షపై చిలుక మెజారిటీతో గెలిచిన సందర్భంగా ధర్పల్లి మండలం అన్ని గ్రామాలలో బిజెపి శ్రేణులు టపాకాయలు పేల్చి, మిఠాయి పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్పల్లి మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయం ప్రజల విజయమని, ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించినందుకు మండల ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి బిజెపి మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, జీర్రా మహిపాల్ యాదవ్,చెలిమెల నవీన్, కర్కా గంగారెడ్డి, చిలుక నరేష్, తాళ్ల రాము,శ్రీకాంత్, పల్దే గంగా దాస్, చిలుక మహేష్, బడిదే రెడ్డి,బంగారు వినయ్, రాజశేఖర్, చేలిమెల రాజేందర్ కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణులు ఊరువాడ సంబురాలు




**ధర్పల్లి విశాల భారతి :** నిన్న (మంగళవారం) వెలువడిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించినందుకు.. దేశ ప్రజలు నరేంద్ర మోడీనీ నమ్మి మూడోసారి కూడా ఓట్లు వేసి గెలిపించినందుకు నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్.. కాంగ్రెస్, బిఆర్ఎస్ లపై లక్షపై చిలుక మెజారిటీతో గెలిచిన సందర్భంగా సితాయిపేట్ గ్రామంలో బిజెపి శ్రేణులు టపాకాయలు పేల్చి, మిఠాయి పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్పల్లి మండల బాల నర్సయ్య మాట్లాడుతూ.. ఈ విజయం ప్రజల విజయమని, ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించినందుకు మండల ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సితాయిపేట్ గ్రామ బిజెపి అధ్యక్షుడు బాల నర్సయ్య,ఉపాధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి జి.నవీన్, పార్టీ కార్యకర్తలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి




**సూర్యాపేట, విశాలభారతి :** స్థానిక సంస్థల ఎన్నికలలోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్గొండ పార్లమెంటు సభ్యులుగా రికార్డు మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గం నుండి కుందూరు రఘువీర్ రెడ్డి కి 70 వేల భారీ మెజారిటీ ఇవ్వడంలో కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కు ధన్యవాదములు తెలిపారు. ఈ ఎన్నికలో ప్రతి ఒక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి భారీ మెజారిటీ తీసుకుని వచ్చారని అన్నారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పార్టీ నాయకులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



**వాజేడు, విశాలభారతి :** గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన ఘటన ములుగు జిల్లా వాజేడు మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది ఇది గ్రామానికి చెందిన ఇల్లెందుల వెంకటి (45) శ్వాస ఆగిపోయి పడిపోవడంతో అది గమనించిన బంధువులు ఉటావుటిన వాజేడు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్య అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం 108 సహాయంతో ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అక్కడి వైద్య పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు నిర్ధారించారు.

విశాల భారతి

GENERAL NEWS

Vishalabharathi Telugu Daily

www.ishalabharathi.comy

epaper: vishalabharathi.comy

జనరల్ న్యూస్



బుధవారం

5.06.2024

హైదరాబాద్



## కావ్య గెలుపుకి కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు

**తొర్రూరు, విశాలభారతి** : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య కి మంచి మెజారిటీ ఇచ్చిన వరంగల్ మరియు పాలకుర్తి ప్రజలకు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ కడియం కావ్య గెలుపులో గెలుపుకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో రానున్న జనరల్ బాడీ ఎలక్షన్లలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన, టిడిపి అభిమానుల సంబరాలు



- పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు సంబరాలు

**అనంతగిరి, విశాలభారతి** : మండల పరిధిలోని గోల్ తండా గ్రామంలో జనసేన పార్టీ, టిడిపి పార్టీ,అభిమానులు సంబరాలు అంబరాలను అంటింది. ఏపీలో జనసేన పార్టీ, టిడిపి పార్టీ ఘనవిజయం సాధించడంతో జనసేన పార్టీ, టిడిపి పార్టీ అభిమానులు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... జనసేన పార్టీ 24 స్థానాలు పోటీ చేసే 22 స్థానాలకు స్వాధీనం చేస్తుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం అయిన విషయం తెలిసింది. దేనికి భయపడకుండా తలవంచకుండా, వైసిపి కార్యకర్తలకు దీటుగా నిలబడి, ప్రతి పేద వాడి తరపున పోరాడిన వ్యక్తి కి ఈరోజు గెలుపు ఇవ్వడం ఆనందదాయకమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనపై యువతకు నమ్మకం

- టీడీపీ పార్టీ జిల్లా నాయకుడు చింతకింది చక్రపాణి



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి** : చంద్రబాబు పాలనపై యువతకు నమ్మకం తో ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి విజయం సాధించిందని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకుడు చింతకింది చక్రపాణి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచాల మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబురాలు చేసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఫలితాలు మొదటి నుంచి టీడిపి గెలుపు దిశగా పయనించిందని తెలంగాణలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా వేడుకలు చేస్తున్నారన్నారు.. ప్రజల్లో మార్పు వచ్చిందని, అత్యధిక మెజార్టీతో టీడీపీ అభ్యర్థులు గెలుపొందారని వారు గుర్తు చేశారు. తెలుగు దేశం అధినేత చంద్రబాబు నాయుడు గెలుపొందడాన్ని హర్షిస్తూ పాలన సాఫీగా కొనసాగించాలని కోరారు.

## కాంగ్రెస్ గెలుపు సంబరాలు

**తుర్కయంజాల్, విశాలభారతి** : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుతో తుర్కయంజాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి విజయోత్సవాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగిందని అన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ కు అత్యధిక మెజార్టీ రావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, పొలిశెట్టి ప్రేమ్ కుమార్, గుడ్ల అర్జున్, దుగ్గాని శ్యామల, హన్మంత్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా... శ్రీగణేష్



- కాంగ్రెస్ కు కలిసొచ్చిన ఉపఎన్నికలు
- సిఎం ఆశీర్వాదం తీసుకున్న గణేష్


**విశాలభారతి,కంటోన్మెంట్** : ఉపఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కలిసివచ్చాయి.కాంగ్రెస్ అభ్యర్థిగా భరిలో నిలిచిన శ్రీగణేష్ తన కళను నెరవేర్చుకున్నాడు. ఉప ఎన్నికల్లో 13 వేల మెజార్టీతో విజయం సాధించి వారసత్వ రాజకీయాలకు చెక్ పెట్టారు. మరో వైపు పదేళ్లుగా ప్రజలకు నిస్వార్థంతో చేసిన సేవకు ప్రతిఫలం లభించిందని ఆయను వివరించారు. మరోవైపు బీజేపీ అభ్యర్థి వంశతిలక్ పై మెజార్టీ సాధించించడం ప్రత్యేకం కాగా బీఆర్ఎస్ నుండి పోటీ చేసిన దివంగత నేత సాయన్న కూతురు నివేదిత సాయన్న మూడో స్థానం కు పరిమితం కావడం ప్రత్యేకం.కాగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చేయడమే తమ ముఖ్యఉద్దేశమని శ్రీగణేష్ ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు వివరించారు.కాగా ఎన్నికల లెక్కింపు కార్యక్రమం ప్రారంభం నుంచే ఆధిక్యత సాధించారు.రెండోస్థానం లో బీఆర్ఎస్ అభ్యర్థి నివేధిత గట్టీ పోటీ ఇచ్చినా చివరి వరకు నిలువలేక పోయింది. మరోవైపు స్థానికులు వారసత్వ రాజకీయాలకు చెక్ పెట్టి కొత్త రాజకీయ నేతకు పట్టంకట్టారని ఈ ఫలితం నిర్దేశించింది. జీవితంతో ఒక్కసారి ఎమ్మెల్యే కావాలని ఆశించిన శ్రీగణేష్ పలుమార్లు పోటీ చేసి ఓటమిని చవిచూశారు,కాగా ఉపఎన్నికలు తనకు కలిసివచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు.దీనితో అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంఖ పెరిగింది.

### శ్రీగణేష్ గెలుపుతో అంబరాన్ని తాకిన సంబరాలు..

కంటోన్మెంట్ నియోజికవర్గం ఎమ్మెల్యేగా శ్రీగణేష్ గెలుపు ఖాయమని తెలిసిన స్థానిక కాంగ్రెస్ నేతలు, క్షార్యకర్తలు, లెక్కింపు కేంద్రానికి పెద్ద ఎత్తున తరలి రావడం తో సందడి వాతావరణం నెలకొన్నది.కాంగ్రెస్ గెలుస్తుందని ఉప ఎన్నికల ప్రచారంలోనే నేతలు ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రక్రియలో మరో రెండు రౌండ్లు పూర్తి అవ్వకముందే కాంగ్రెస్ నేతల్లో సంబురాలు మొదలయ్యాయి.శ్రీగణేష్ గెలుపును అధికారికంగా ప్రకటించిన తర్వాత సందడి చేశారు.శ్రీగణేష్ కు వీరతిలకం దిద్ది, పూలదండలు వేసి, స్వీట్లు పంచారు. భుజాల పై ఎమ్మెల్యేను ఎత్తుకుని ఊరేగారు.

### మార్పుకోరిన ఓటర్లు....శ్రీగణేష్ కు పట్టం.

కాగా ఈ ఎన్నిక శ్రీగణేష్ కు చావో రేవో అన్నట్లు తీసుకున్నారు. దీనితో మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు ప్రోత్సాహంతో కాంగ్రెస్ పార్టీలో చేండం ఆతర్వాత ఆయన పూర్తి సహకారంతో కంటోన్మెంట్ లో చక్రం తిప్పారు. మరో వైపు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీగణేష్ కు మంత్రి పదవి ఇస్తారా లేదా అన్నది తెలియాల్సి ఉంది.





## బతుకు భరోసా పోస్టర్ ఆవిష్కరణ

- పసునూరి సత్యనారాయణ

**దేవరుప్పుల, విశాలభారతి** : మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పిఎంపి మండల అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎంపీ,పిఎంపి లపై టిఎస్ఎంసి పేరుతో జరుగుతున్న దాడులకు నిరసనగా జిల్లా కేంద్రంలో ఈ నెల 6 వ తేదీన నెహ్రూ పార్క్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఆవరణలో రిలే నిరాహారదీక్షలు చేపట్టి 16 వ తేది వరకు నిరాహార దీక్షలు చేపడుతామని, జనగామ జిల్లా వ్యాప్తంగా సుమారు 800 వందల మంది ఆర్ఎంపీ, పిఎంపిలు ఈ ర్యాలీలో పాల్గొని రిలే నిరాహారదీక్షలో పాల్గొంటారని,మారుమూల ప్రాంతాల్లో ప్రథమ చికిత్స చేసి ప్రజల ప్రాణాలు కాపాడేది ఆర్ఎంపీ, పిఎంపిలని,ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్న మాపై జరుగుతున్న దాడులను గ్రామాల్లో ఉన్న ప్రజలు గ్రహించి మాకు సానుభూతి తెలిపారని,జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రజలు మాకోసం మేము నిర్వహించే రిలే నిరాహారదీక్షలో పాల్గొని మాకు మద్దతు తెలుపుతామని అన్నారని,ఆర్ఎంపీ,పిఎంపి ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీ,రిలే నిరాహారదీక్షలో జిల్లాలో ఉన్న ఆర్ఎంపీ, పిఎంపిలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పిఎంపి జిల్లా ప్రధాన కార్యదర్శి మంతన రమేష్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంగ రామకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు గుండు సుధాకర్, కోశాధికారి తీగల సత్యనారాయణ,సభ్యులు కర్రె శ్రీశైలం, ప్రభాకర్, కొంగ సతీష్,పాల్గొన్నారు.

## పడి లేచిన కెరటం పవన్ కళ్యాణ్

- పవన్ గేలుపుతో ఐలపురం గ్రామస్తులు సంబరాలు.
- కళ్యాణ్ గెలుపుతో ఆంధ్ర అభివృద్ధి
- ఆంగోతు శశి కుమార్



**సూర్యాపేట, విశాలభారతి** : ఆంధ్రప్రదేశ్ లో వెలువడిన ఫలితాల్లో పిఠాపురంలో పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా సూర్యాపేట జిల్లా ఐలాపురం గ్రామ అధ్యక్షుడు శశికుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తూ, పవన్ కళ్యాణ్ గెలుపు కోరుతూ సహకరించిన ప్రతి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పవన్ గెలుపుతో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. ఆ గ్రామంలో పటకాయలు పేలుస్తూ పవన్ కళ్యాణ్ గెలుపు సందర్భంగా కేకును కట్ చేస్తూ పిఠాపురం ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## పాలకవీడులో హస్తంకు భారీ మెజార్టీ

- కాంగ్రెస్ శ్రేణులు సమిష్టి కృషి సఫలం



**పాలకవీడు, విశాలభారతి** : నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీని సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి, పాలకవీడు మండల కాంగ్రెస్ పార్టీ తమ మండలంలో అత్యధికంగా 9346 ఓట్ల మెజారిటీ వచ్చేలా కృషి చేసింది.పార్టీ కార్యకర్తలను,పొత్తులో భాగంగా సహకారం అందించిన మిత్రపక్షాలను కలుపుకొని మండల ంలోని 22 గ్రామాల్లో ఏర్పాటు చేసిన 27 బూతుల్లో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్, బిజెపిల కన్నా పై చేయి సాధించింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు స్వగ్రామం జాన పహాడ్ లో అత్యధికంగా 905 ఓట్ల మెజారిటీ రాగా, శూన్యం పహాడ్ లో 805 ఓట్లు మెజార్టీ, బొత్తలపాలెం గ్రామంలో 727 ఓట్ల మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అనారోగ్యం కారణంగా మండలంలో ప్రచారానికి రాలేక పోయిన కాని మండల నాయకత్వం కాంగ్రెస్ కుటుంబసభ్యులను కలుపుకొని సమిష్టిగా ప్రచారం చేసి భారీ మెజార్టీ తీసుకురావడంలో సఫలీకృతం అయింది.రానున్న రోజుల్లో మంత్రివర్యులు,కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరుస్తామని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు.

## ఆంధ్ర కూటమి గెలుపు

- ఓయూలో బాబు అభిమానుల సంబరాలు
- ఆంధ్రప్రదేశ్ ఓటర్స్ కు పాదాభివందనం
- సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు

**సికింద్రాబాద్ , విశాలభారతి** : కీలకమైన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు గొప్ప నిర్ణయం తీసుకున్నట్లు మంచి తీర్పు ఇచ్చారని సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ లో ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ,ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు చిత్రపటానికి బుడిద గుమ్మడికాయతో దిష్టి తీసి స్వీట్స్ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. మళ్ళీ బాబుకు కేంద్రంలో చక్రం తిప్పే సమయం వచ్చిందన్నారు..ఆయనను ప్రధానిగా చేస్తే దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ యాదవ్ , నాయుడు , వేమూరు సతీష్ , శ్రీనివాస్, మురళీ కృష్ణ , రాజ్ , రాము జనసేన విద్యార్థి విభాగం ఓయూ అధ్యక్షుడు వినోద్ నాయక్ విధాది విభాగం సభ్యులు సతీష్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# టీడీపీ కూటమి ఘన విజయం

- 164 స్థానాల్లో విజయం దుందుభి
- ఏపీ చరిత్రలో వైసీపీకి ఘోర ఓటమి
- 11 స్థానాలకే వైసీపీ పరిమితం
- 8 సీట్లలో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులు
- సంక్షేమ పథకాలు వద్దే వద్దన్న జనం
- 165 స్థానాల్లో గెలుపుతో ఏపీలో కూటమి ప్రభంజనం
- 136 స్థానాల్లో తెలుగుదేశం విజయం
- 10 స్థానాల్లో పోటీచేసిన బీజేపీ 8 సీట్లల్లో ఘన విజయం
- పోటీ చేసిన 21కి 21 స్థానాల్లో జనసేన విక్టరీ
- 100 పర్సెంట్ స్టైక్ రేట్ తో పవన్ కళ్యాణ్ ప్రభంజనం



**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ :** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మెజార్టీ సీట్లను సాధించింది. అధికార వైసీపీని మట్టికరిపించి.. అనూహ్యంగా 164 స్థానాల్లో విజయం దుందుభి మోగించింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే తొలిసారిగా భారీ మెజార్టీతో టీడీపీ కూటమి గెలుపొందింది. టీడీపీ కూటమి గెలుపుతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. పార్టీ కార్యాలయాల్లో బాణాసంచా కాల్చి, డ్యాన్సులు వేస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఏపీ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైంది. 175 అసెంబ్లీ సీట్లకు గాను ఎన్డీఏ కూటమి 164 సీట్లతో అఖండ విజయాన్ని నమోదు చేసింది. వైసీపీ కేవలం 11 స్థానాలతోనే సరిపెట్టుకుంది. ఎన్డీఏ కూటమిలోని పార్టీలను చూసుకుంటే.. టీడీపీ మొత్తం 144 స్థానాల్లో పోటీ చేయగా 135 స్థానాల్లో నెగ్గింది. జనసేన 21కి 21 స్థానాలు సొంతం చేసుకుని 100% విజయాన్ని సాధించింది. ఇక బీజేపీ మొత్తం 10 చోట్ల పోటీ చేయగా.. 8 సీట్లలో గెలుపొందింది. మొదట్లో వైసీపీ 10 స్థానాలకే పరిమితం అవుతుందని అనుకున్నారు కానీ.. చివర్లో ఆ పార్టీ మరో స్థానాన్ని తన ఖాతాలో వేసుకుంది. ప్రకాశం జిల్లా దర్శి స్థానం ఫలితంపై చివరి వరకూ ఉత్కంఠ కొనసాగింది. తొలి రౌండ్‌లలో టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఆధిక్యంలో కొనసాగారు. కానీ.. చివరి రౌండ్‌లకు వచ్చేసరికి కథ అడ్డం తిరిగింది. వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ ఆధిక్యంలో వచ్చారు. చివరికి ఆయన 2,597 ఓట్ల తేడాతో విజయం సాధించారు. దీంతో.. వైసీపీ సంఖ్య 11కి చేరింది. ఏపీ చరిత్రలో ఇంత ఘోర ఓటమి నమోదు కావడం ఇదే మొదటిసారి. గత ఎన్నికల్లో టీడీపీ 23 సీట్లతో ఓటమిపాలవ్వగా.. ఈసారి వైసీపీ (11 సీట్లు) అంతకంటే అవమానకరమైన పరాజయాన్ని చవిచూసింది.

### 8 జిల్లాల్లో టీడీపీ కూటమి క్లీన్‌స్వీప్

మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 110 సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ, ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఉమ్మడి విశాఖలో 2, ఉమ్మడి ప్రకాశంలో ఒకటి, ఉమ్మడి కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 10 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 55 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది.

### 47,340 ఓట్లతో గెలిచిన చంద్రబాబు

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గంలో ఘన విజయం సాధించారు. తన సమీప వైసీపీ ప్రత్యర్థి కేఆర్ జే భరత్ పై చంద్రబాబు 47,340 ఓట్ల తేడాతో గెలుపొందారు. మొత్తం 18 రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి చంద్రబాబుకు 1,20,926 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి భరత్ కు 73,585 ఓట్లు వచ్చాయి. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 1989 నుంచి కుప్పం నుండి పోటీ చేస్తున్నారు. ఎనిమిదోసారి కూడా కుప్పం నుండి చంద్రబాబు నాయుడు విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు.

### 70,354 ఓట్ల మెజారిటీతో పవన్ గెలుపు

పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి జనసేన పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు సూపర్ స్టార్ పవన్ కళ్యాణ్ విజయం సాధించారు. వైఎస్ఆర్‌సీపీ ప్రత్యర్థి వంగగీతపై 70,354 ఓట్ల మెజారిటీతో పవన్ గెలుపొందారు. ఎగ్జిట్ పోల్స్ సూచించినట్లుగా, పవన్ తన అభిమానులు, మద్దతుదారుల ముఖాల్లో విపరీతమైన చిరునవ్వు తెచ్చి, ఎన్నికలలో నాకౌట్ ప్రదర్శన ఇచ్చాడు.

### లోకేశ్ రికార్డు విజయ్ణం

టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చరిత్రను సృష్టించారు. దశాబ్దాలుగా టీడీపీ ఓటమి చెందిన మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేశ్ భారీ మెజార్టీతో గెలిచారు. వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యపై 91413 ఓట్ల మెజార్టీతో లోకేశ్ విజయం సాధించారు. మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ 1985 లో చివరిసారిగా గెలిచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అనేక ఎన్నికల్లో ఓటమిని చవిచూసింది. గత 2019 ఎన్నికల్లో కూడా టీడీపీ తరపున పోటీ చేసిన లోకేశ్ ఓటమి చెందారు.

### ప్రజలు గెలిచారుః చంద్రబాబు నాయుడు

ఏపీ ఎన్నికల్లో తమ కూటమి విజయంపై చంద్రబాబు స్పందించారు. ఆంధ్రప్రదేశ్ గెలిచిందని%ా%ఆంధ్రప్రదేశ్ ప్రజలు గెలిచారని సోషల్ మీడియా వేదికగా సంతృప్తి వ్యక్తం చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరం కలిసి గెలిచామని.. అందరం కలిసే అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏపీ భవిష్యత్తు కోసం ఎంతో నిబద్ధతతో ఉన్న పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ, పురందేశ్వరికి అభినందనలు తెలిపారు. కార్యకర్తల కృషితోనే ఇంత పెద్ద విజయం సాధ్యమైందని అన్నారు.

### పవన్ కల్యాణ్‌తో చంద్రబాబు భేటీ

ఎన్నికల ఫలితాల్లో విస్పష్టమైన మెజారిటీ రావడంతో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పవన్ సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా భేటీ అయిన నేతలు.. ప్రభుత్వ ఏర్పాటు, సీఎం ప్రమాణస్వీకారానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

### ఈ నెల 9 న ముఖ్యమంత్రిగా చంద్రబాబు

ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి.. ముహూర్తం ఖరారైంది. ఈ నెల 9 న ముఖ్యమంత్రిగా చంద్రబాబు అమరావతిలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొత్త మంత్రి వర్గంలో మిత్ర పక్షం నుంచి ఎవర్ని కేబినెట్‌లోకి తీసుకుంటారు. పవన్ కల్యాణ్‌కు ఏ పదవి ఇస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

వైకాపా గెలిచిన అసెంబ్లీ స్థానాలివే..
పులివెందుల: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
బద్వేలు: దాసరి సుధ
పుంగనూరు: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
మంత్రాలయం: వె.బాలనాగిరెడ్డి
ఆలూరు: బూసినే విరూపాక్షి
యర్రగొండపాలెం (ఎస్సీ): తాటిపత్రి చంద్రశేఖర్
అరకు(ఎస్టీ): రేగం మత్స్యలింగం










పాడేరు (ఎస్టీ): మత్స్యరాస విశ్వేశ్వరరాజు
రాజంపేట: ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి
తంబళ్లపల్లి: పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి
దర్శి: బూచేపల్లి శివప్రసా[illegible]

ఎన్నికల ఫలితాలు
ఎన్డీఏ(టీడీపీం): 164
టీడీపీ: 135
జనసేన: 21
బీజేపీ: 8
వైసీపీ: 11




## పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శం

- మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయకుమార్ గుప్తా



**కూకట్ పల్లి విశాలభారతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఒరవాడిని సృష్టించి పిఠాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించిన కొణిదల పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శమని కూకట్పల్లి చెందిన జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా అన్నారు. గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం , బిజెపి పార్టీలతో కలిసి తో జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించిన పవన్ కళ్యాణ్ 70 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీ సాధించి విజయం పొందారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమన్న వైసీపీ నేతల అహంకారపు ధోరణికి తన విజయంతో సమాధానం చెప్పారు .అహంకారం ఎప్పటికీ పనిచేయదని గత అధికార ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారు. ఎవరిని తక్కువ అంచనా వేయొద్దని తన గెలుపుతో నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను తనదైన శైలిలో అభివృద్ధి చేసి చూపించడం పవన్ కళ్యాణ్ ప్రత్యేకత అన్నారు . తనకు విజయం అందించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో పాటుగా తన మిత్రపక్షులైన కూటమి తెలుగుదేశం, బిజెపి నేతలకు ప్రత్యేక జై కుమార్ గుప్తా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు స్నేహితుల్లో కలిసి తాపాసులు కాల్చి సీట్లు పంచి పెడుతూ సంబరాలు నిర్వహించారు.



## బీజేపీ గ్రాఫ్ డౌన్

- మిత్రపక్షాల, బీజేపీ మనుషులతో కలిసి సర్వే
- ప్రధాని నరేంద్ర మోడీపై వ్యతిరేకత

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** ఎన్డీఏ కూటమి గత 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో కొనసాగుతోంది. 2014 తో పోల్చితే నరేంద్ర మోదీ.. మరింత బలమైన నాయకుడిగా మారారు. దేశం మొత్తం మోదీ మేనియా నడుస్తోంది. బీజేపీ అడుగుపెట్టని రాష్ట్రంలో కూడా విజయాలు సాధించింది అంటే అది నరేంద్ర మోదీ చేసిన మ్యాజిక్ వల్లే. ఇక 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా మెజార్టీ సాధించిన బీజేపీ.. అనూహ్యంగా ఈసారి 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం.. మేజిక్ ఫిగర్‌ను అందుకోలేక పోయింది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ.. తొలిసారి మిత్ర పక్షాల మద్దతుతో కేంద్రంలో అధికారాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే ఎన్నికల ప్రచారంలో ఎక్కడ చూసినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి మొదలుపెడితే సామాన్య కార్యకర్త వరకు “అబ్ కీ బార్ చార్ సౌ పార్” అనే నినాదం వినిపించారు. కానీ ఫలితాల వద్దకు వచ్చేసరికి.. అది పనిచేయలేదు. 2019 ఎన్నికల్లో 303 స్థానాలు గెలుచుకుంటే ప్రస్తుతం మాత్రం 240 స్థానాలకే పరిమితమైంది. దీంతో 10 ఏళ్ల చరిత్రలో తొలిసారి అధికారాన్ని ఏర్పాటు చేసేందుకు మిత్రపక్షాలపై ఆధారపడేలా చేసింది. అయితే ఎన్డీఏకు 400 కుపైగా సీట్లు.. అందులో బీజేపీకి సొంతంగా 370 స్థానాలు వస్తాయని బీజేపీ ఆశించింది. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసినందుకు గుర్తుగా 370 సీట్లు వస్తాయని అంచనా వేసింది. దీంతో బీజేపీ సీట్లు భారీగా పడిపోవడానికి గల కారణాలపై రాజకీయ విశ్లేషకులు రకరకాల కారణాలు చెబుతున్నారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదలతోపాటు అగ్నివీర్ పథకం బీజేపీని వెనక్కి లాగాయని పేర్కొంటున్నారు. సైన్యంలో అత్యధిక సంఖ్యలో యువకులు చేరే రాజస్థాన్, హర్యానా రాష్ట్రాల్లో బీజేపీకి సీట్లు తగ్గడం వెనుక కేంద్ర తీసుకువచ్చిన అగ్నివీర్ పథకమే అనే భావన వ్యక్తం చేస్తున్నారు. ఇక దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గతంలో 2019 ఎన్నికల్లో యూపీలో ఉన్న 80 స్థానాల్లో బీజేపీ సొంతంగా 62 సీట్లు సాధించగా.. మిత్రపక్షం మరో 2 స్థానాలు గెలుచుకుంది. అయితే ఈసారి ఆ సంఖ్య దాదాపు సగానికి తగ్గింది. ఈసారి బీజేపీ 33 సీట్లలో మాత్రమే గెలుపొందింది. ఉత్తర్‌ప్రదేశ్‌తోపాటు దేశవ్యాప్తంగా అయోధ్య రామమందిర నిర్మాణం, బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ గురించి.. విస్తృత ప్రచారం చేసినా.. ఓటర్లు బీజేపీ వైపు చూడలేదని అర్థం అవుతోంది. ఇక అయోధ్య రామ మందిరం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పరాజయం పాలవడం గమనార్హం.

## నైతిక విజయం నాదే

- కుమ్మక్కైన బీఆర్ఎస్, బీజేపీ
- కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



**పటాన్ చెరు,విశాలభారతి :** మెదక్ పార్లమెంటు ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమి చెందిన నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దేనని ఆ పార్టీ అభ్యర్థి నీలం మధు అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఫలితాలు అనంతరం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంలో భాగంగా ఒక్కటై బీసీ బిడ్డను ఓడించడానికి కుట్ర చేశారని ఆరోపించారు. రెండు పార్టీల అంతర్గతంగా ఒప్పందంతో బిజెపి అభ్యర్థిని గెలిపించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డకు అవకాశం కల్పిస్తే ఓర్వలేక కుట్రలు పన్నారన్నారు. అయినా ప్రజలు ఆ పార్టీల కుట్రలను తిప్పికొడుతూ తనకు నైతిక విజయం అందించేలా ఓట్లను వేశారన్నారు. ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంటు నుంచి తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ గార్ల తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కష్టపడిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు తనను కుటుంబ సభ్యుడిలా ఆదరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఓడినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని నీలం మధు హామీ ఇచ్చారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
మంగళవారం,
04.06. 2024
హైదరాబాద్
vishalabharathi Telugu Daily




# తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి గెలుపు సంబురాలు జరుపుకుంటున్న సినీ, మీడియా అభిమానులు



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయాన్ని సాధించిన నేపథ్యంలో ఆ అపూర్వ విజయాన్ని సంతోషంగా సెలబ్రేట్ చేసుకున్నారు. తెలుగు సినీ, మీడియా అభిమానులు. సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ నుంచి నిర్మాతలు టి ప్రసన్నకుమార్, దామోదర ప్రసాద్, టీవీ 5 ఎంటర్ టైన్ మెంట్ ఎడిటర్ వైజే రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణా సంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత టి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి అపూర్వ విజయాన్ని సాధించడం ఆనందంగా ఉంది. కూటమి నేతలు చంద్రబాబు నాయుడు గారు, పవన్ కల్యాణ్ గారు, బీజేపీ నేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. మరోసారి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉంది. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే తెలుగు చిత్ర పరిశ్రమ హైదరాబాద్ లో ఎంతో అభివృద్ధి చెందింది. ఇప్పుడున్న ఎఫ్ఎన్ సీసీ ఏర్పాటు చేసింది కూడా చంద్రబాబు గారే. గత ఐదేళ్లుగా నంది అవార్డుల కార్యక్రమాలు నిలిచిపోయాయి. చంద్రబాబు గారు సీఎంగా పదవి చేపట్టాక మళ్లీ నంది పురస్కారాలు ఇవ్వాలని ఆశిస్తున్నా.. పర్వతనేని రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగటం చాలా ఆనందంగా వుంది. గెలిచిన NTR కుటుంబ సభ్యులందరికి శుభాకాంక్షలు. కొత్త ప్రభుత్వానికి స్వాగతం చెబుతున్నాం అన్నారు. నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ ఎన్నికల్లో కూటమి నేతలకు ఈసారి ఏపీ ఎన్నికల్లో ఘన విజయం దక్కింది. చంద్రబాబుగారు, పవన్ గారు, బీజేపీ నేతలకు శుభాకాంక్షలు. మంచి పరిపాలనతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో పాటు తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కొత్త ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఆశిస్తున్నాం. అన్నారు. టీవీ 5 ఎంటర్ టైన్ మెంట్ ఎడిటర్ వైజే రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి అపూర్వ విజయాన్ని సాధించడం ఆనందంగా ఉంది. కూటమి నేతలు చంద్రబాబు నాయుడు గారు, పవన్ కల్యాణ్ గారు, బీజేపీ నేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కూటమి ఆధ్వర్యంలోని కొత్త ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది కోరుకుంటున్నా. అన్నారు.


# పవన్ ఓజీ.. సరైన టైంకి సరైన పోస్టర్!

ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. రాజకీయాల్లోకి వచ్చి పదేళ్లు అయ్యాక.. ఇప్పుడు తొలి విజయం సాధించారు పవన్! పిఠాపురం నుంచి 50 వేలకు పైగా మెజారిటీతో గెలిచే దిశగా దూసుకెళ్తున్నారు. అంతే కాదు జనసేన పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులంతా విజయం సాధించేలా ఉన్నారు. దీంతో పవన్ ఫ్యాన్స్ ఓ రేంజ్ లో సంబరాలు చేసుకుంటున్నారు. నెట్టింట ఎక్కడ చూసినా పవన్ కోసమే పోస్టులు కనిపిస్తున్నాయి. అయితే ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ సినిమా నుంచి సూపర్ అప్డేట్ వచ్చింది. సుజిత్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ కొన్ని నెలల క్రితం మొదలైంది. ఆ సమయంలో మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ తో మంచి బజ్ క్రియేట్ చేశారు. పోస్టర్లతో హోరెత్తించారు. ఆ తర్వాత పవన్ ఎన్నికల్లో బిజీగా మారడం వల్ల షూటింగ్ కు బ్రేక్ పడింది. ప్రముఖ నగరాల్లో తీయాల్సిన షూటింగ్ పార్ట్ కాస్త ఎక్కువే పెండింగ్ ఉంది. తాజాగా మేకర్స్.. ఓజీ నుంచి అదిరిపోయే పవన్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఎవ్వరికీ అందదు అతని రేంజ్.. రెప్ప తెరిచేను రగిలే రివెంజ్ అంటూ రాసుకొచ్చారు. పోస్టర్ లో పవన్ కూలింగ్ గ్లాసెస్ పెట్టుకొని స్టైలిష్ గా చైర్ లో కూర్చుని కనిపిస్తున్నారు. పోస్టర్ పై మేకర్స్.. ఓజీ టైమ్ బిగిన్స్ అంటూ రైటప్ ఇచ్చారు. ఇప్పుడు పవన్ పోస్టర్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. పవన్ పోస్టర్ వేరే లెవల్ లో ఉందని కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పరిస్థితులకు ఓజీ మేకర్స్ రిలీజ్ చేసిన పోస్టర్ కరెక్ట్ గా సెట్ అయ్యిందని నెటిజన్లతో పాటు పవన్ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి సరైన సమయంలో పోస్టర్ రిలీజ్ చేశారని అంటూ.. స్పెషల్ థ్యాంక్స్ కూడా చెబుతున్నారు. ఓజీ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ పెట్టిన పోస్ట్ కు లైకుల వర్షం కురిపిస్తున్నారు. రీ షేర్ చేస్తూ రచ్చ రచ్చ చేస్తున్నారు. పవన్ క్రేజ్ అంటే ఇలా ఉంటుందని ఆయన ఫ్యాన్స్ చెబుతున్నారు. ముంబయి బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా సుజిత్ గ్రాండ్ గా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్, శ్రియా రెడ్డి, బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ, సీనియర్ నటుడు వెంకట్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రూ.200 కోట్లకు పైగా బడ్జెట్ తో డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 27న తేదీన ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. కానీ విడుదల పోస్ట్ పోన్ అవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరేం జరుగుతుందో చూడాలి.



# మనమే' బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆడియన్స్ ని సీట్లో అతుక్కునేలా చేస్తాయి

**: మ్యూజిక్ డైరెక్టర్ హేశం అబ్దుల్ వహాబ్**



డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే' తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్ లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యుజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ హేశం అబ్దుల్ వహాబ్ మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. హాయ్ నాన్న, మనమే కంప్లీట్ డిఫరెంట్ ఫిల్మ్స్. రెండు వేరు వేరు కథలు. ఈ రెండు సినిమాలకి ఎక్కడా కంపేరిజన్ లేదు. మనమే చాలా డిఫరెంట్ ఎమోషన్స్ వున్న కథ. కథ గురించి ఇప్పుడే ఎక్కువ రివిల్ చెయకూడదు. 'మనమే' ప్రోపర్ కమర్షియల్ ఫిల్మ్. ఇంత డిఫరెంట్ ఫిల్మ్ ని చేయడం ఇదే మొదటిసారి. స్కోరింగ్ మొదలుపెట్టినప్పుడు ఇన్ని పాటలు వస్తాయని మేము ఊహించలేదు. డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య గారు చాలా స్మార్ట్. ఆయన సినిమాని అద్భుతంగా మలిచి మంచి మ్యూజిక్ చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఫస్ట్ హాఫ్ కంపోజ్ చేసినప్పుడే దాదాపు పది పాటలు వరకూ వచ్చాయి. సెకండ్ హాఫ్ కి మరో ఆరు పాటలు అవసరం అవుతాయని భావించాం. సినిమా కోసం 16 పాటలు చేయడం నాకు ఇదే తొలిసారి. 11 ప్రోపర్ సాంగ్ ట్రాక్స్. మరో ఐదు డిప్, బిట్ సాంగ్స్ గా వస్తాయి. ఇలాంటి మంచి ప్రాజెక్ట్స్ తో రావడం గాడ్ బ్లెస్సింగ్స్ గా భావిస్తాను. ఖుషి, హాయ్ నాన్న మ్యూజిక్ ని ఆడియన్స్ చాలా గొప్పగా రిసీవ్ చేసుకున్నారు. ఇప్పుడు మనమే వస్తుంది. మనమే లో నా కంప్లీట్ మ్యూజిక్ నాలెడ్జ్ ని ఎక్స్ ప్రెషన్ చేయడానికి అవకాశం దక్కింది. చాలా ఇష్టంగా ఈ ప్రాజెక్ట్ చేశాను. నా ప్రీవియస్ ప్రాజెక్ట్స్ కంటే చాలా హార్డ్ వర్క్ చేశాను. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాము. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మనమే లో గ్రేట్ మ్యూజికల్ ఎక్స్ పీరియన్స్. దాదాపు రెండు నెలలు స్కోర్ కోసం పని చేశాం. మనమే కంప్లీట్ డిఫరెంట్ మ్యూజికల్ ఎక్స్ పీరియన్స్. సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆడియన్స్ ని సీట్లో అతుక్కునేలా చేస్తాయి.

# దేవర మీదే జాన్వి ఆశలన్నీ..?

బాలీవుడ్ భామ జాన్వి కపూర్ లేటెస్ట్ మూవీ మిస్టర్ అండ్ మిసెస్ మహి సినిమాపై భారీ హోప్ పెట్టుకోగా అది కాస్త మిస్ ఫైర్ అయ్యింది. శరణ్ శర్మ డైరెక్ట్ చేసిన ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించడంలో విఫలమైంది. సినిమా కథ, కథనం ఏది ఆడియన్స్ ని రీచ్ కాలేదని చెబుతున్నారు. ఇదిలాఉంటే జాన్వి కపూర్ కెరీర్ సౌత్ సినిమాల మీద డిపెండ్ అయ్యింది. తెలుగులో యంగ్ టైగర్ ఎన్.టి.ఆర్ తో దేవర సినిమాతో ఎంట్రీ ఇస్తున్న అమ్మడు ఈ సినిమా మీదే చాలా నమ్మకం పెట్టుకుంది. అభిప్రాయం ఎన్.టి.ఆర్ తో సినిమా సైన్ చేసే టైం లో సౌత్ సినిమాలకు ఇది సరైన టైమా కాదా అని ఒకటికి రెండుసార్లు ఆలోచించిన జాన్వి కపూర్ RRR తర్వాత తారక్ క్రేజ్ చూసి టైగర్ తో జోడీ కట్టేందుకు ఓకే చెప్పింది. కొరటాల శివ డైరెక్షన్ లో వస్తున్న దేవర సినిమాతో జాన్వి అదరగొట్టాలని ఫిక్స్ అయ్యింది. మిస్టర్ అండ్ మిసెస్ మహి సినిమాను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేయాలని అనుకున్నా దేవర టీం కాదని చెప్పడంతో ఆ ప్రయత్నాన్ని వెనక్కి తీసుకున్నారు. Also Read - వెళ్లిపోకే 'శ్యామల'.. నిర్మాత SKN పోస్ట్ వైరల్ తెలుగులో జాన్వి ఎంట్రీ దేవరతోనే జరగాలని ఎన్.టి.ఆర్ అండ్ టీం ఫిక్స్ అయ్యింది. ఐతే మిస్టర్ అండ్ మిసెస్ మహి సినిమా రిజల్ట్ చూశాక ఆ సినిమా తెలుగులో రిలీజ్ చేయకపోవడమే బెటర్ అని అనుకున్నారు. ప్రస్తుతం జాన్వి ఫోకస్ అంతా దేవర మీద ఉంది. ఈ సినిమాతో ఎలాగైనా పాన్ ఇండియా వైడ్ గా హిట్ కొట్టాలని చూస్తుంది అమ్మడు. దేవర పూర్తి కాకుండానే రాం చరణ్ తో సినిమా లాక్ చేసుకుంది జాన్వి కపూర్. బుచ్చి బాబు డైరెక్షన్ లో వస్తున్న చరణ్ సినిమా కూడా జాన్వి కెరీర్ కి హెల్ప్ అవుతుందని అంటున్నారు. దేవర, RC16 రెండు సినిమాలతో జాన్వి టాలీవుడ్ లో తన ఇంపాక్ట్ చూపించాలని చూస్తుంది. మరి బాలీవుడ్ లో హిట్ ట్రాక్ తప్పిన జాన్వి తెలుగు పాన్ ఇండియా సినిమాలతో ట్రాక్ ఎక్కుతుందేమో చూడాలి. మరి జాన్వి కపూర్ లక్ ఎలా ఉందో ఈ రెండు సినిమాలతో తెలుస్తుంది. శ్రీదేవి తనయురాలు తెలుగు ఎంట్రీ అనగానే శ్రీదేవిని ఇష్టపడే అభిమానులంతా జాన్వి సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. వారిని సాటిస్ఫై చేసేలా జాన్వి అభినయం చూపిస్తుందా లేదా అన్నది కూడా చూడాలి.



# మృణాల్ మాట తప్పక తప్పట్లేదా..?

సినిమాల్లోకి వస్తున్నాం అంటేనే అక్కడ కొన్ని పరిస్థితులకు తలొగ్గక తప్పదని తెలిసిందే. గ్లామర్ ఫీల్డ్ లో అన్ని మనకు నచ్చినట్టు.. మనకు కలిసి వచ్చేట్టు జరుగుతాయని చెప్పడం కష్టం. అందుకే చాలా మంది సినిమాల్లోకి వెళ్తా పేరెంట్స్ ముందే నో చెప్పేస్తుంటారు. కొంతమంది మాత్రం కొన్ని కండీషన్స్ తో ఓకే చెబుతారు. బాలీవుడ్ లో సినిమాలు చేసి ఆ తర్వాత టాలీవుడ్ షిఫ్ట్ అయ్యి ఇక్కడ సక్సెస్ ఫుల్ కెరీర్ కొనసాగిస్తున్న మృణాల్ ఠాకూర్ కి కూడా ఇంట్లో వాళ్లు కండీషన్స్ పెట్టారట. ముందు సీరియల్స్ లో నటించి ఆ తర్వాత సినిమాల్లో ఛాన్స్ అందుకున్న మృణాల్ సీతారామం తో తెలుగు ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో అమ్మడికి ఇక్కడ సూపర్ క్రేజ్ ఏర్పడింది. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న చేసిన మృణాల్ ఆ సినిమాతో కూడా డీసెంట్ హిట్ అందుకుంది. ఇలా చేసిన రెండు సినిమాలతో అమ్మడు సూపర్ పాపులర్ అయ్యింది. ఇక థర్డ్ మూవీ విజయ్ దేవరకొండతో ది ఫ్యామిలీ స్టార్ చేయదా అది కాస్త బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఐతే సినిమా ఫ్లాప్ అయినా మృణాల్ తనకు ఇచ్చిన పాత్రకు మంచి పర్ఫార్మెన్స్ ఇచ్చింది. ఇదిలా ఉంటే అమ్మడు బాలీవుడ్ లో ఎక్కువగా అవకాశాలు రావట్లేదని బాధపడుతుంది. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చే టైం లో బోల్డ్ పాత్రల్లో నటించనని తండ్రికి మాట ఇచ్చిందట మృణాల్ ఠాకూర్. ఐతే బాలీవుడ్ లో మాత్రం అమ్మడికి అలాంటి పాత్రలు రావడం వాటికి నో చెప్పడం జరుగుతుంది అభివాదం తండ్రికి ఇచ్చిన మాట కోసం బోల్డ్ పాత్రల్లో నటించకూడదని ఫిక్స్ అయిన మృణాల్ ఇలానే ఉంటే కెరీర్ రిస్క్ లో పడుతుందని గుర్తించి మాట తప్పాలని ఫిక్స్ అయ్యిందట. ఈమధ్యనే బాలీవుడ్ లో ఒక సినిమా ఛాన్స్ రాగా అందులో ఒక రేంజ్ లో రెచ్చిపోవాల్సి ఉన్నా ఎలాంటి డౌట్ లేకుండా ఓకే చెప్పిందట అమ్మడు. మృణాల్ ఠాకూర్ నిర్ణయం ఆమె ఫ్యామిలీ మెంబర్స్ ని ఇబ్బంది పెట్టొచ్చేమో కానీ కొన్నాళ్లు కెరీర్ ఇలానే కొనసాగాలంటే మాత్రం అమ్మడు ఇలా చేయక తప్పదు. తెలుగులో మాత్రం మృణాల్ కి మంచి మంచి పాత్రలే వస్తున్నాయి కాబట్టి ఇక్కడ ఈ హీరోయిన్ కి తిరుగులేదని చెప్పొచ్చు

# బుక్కా పకీర్ "టీజర్ కు విశేష స్పందన



యుక్తా ఆర్ట్స్ పతాకంపై అనిల్, నందిని, హీరోహీరోయిన్లుగా అనిల్ వాటుపల్లి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ " బుక్క ప కీర్ ." పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈచిత్రం జూలై నెలలో ప్రేక్షులముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఇటీవలే టిజర్ ను విడుదల చేసింది . ఈ టీజర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా చిత్ర దర్శక నిర్మాత అనిల్ వాటుపల్లి మాట్లాడుతూ ఇదొక డిఫరెంట్ యాక్షన్ ఎంటర్టైనర్. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. అన్ని హంగులతో జూలై నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాము " అన్నారు. అనిల్, నందిని , త్రివేణి, స్వాతి, చిత్రం శ్రీను, వెంకీ రామచంద్ర, రాజేంద్ర ,లోబో తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: ఎమ్ ఎస్. కిరణ్ కుమార్, పబ్లిసిటీ డిజైనర్: వెంకట్ , ఎడిట్ :gs స్టూడియోస్, మ్యూజిక్: లలిత్ కిరణ్, పి అర్ ఓ:బి. వీరబాబు , కో ప్రొడ్యూసర్స్: కె. పవన్ కుమార్, నరేంద్ర వాటుపల్లి, ప్రొడ్యూసర్ & డైరెక్టర్: వాటుపల్లి అనిల్.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.